A/18-2-63.

స్థాపితము 1925 డిసెంబర్ 02

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 * సంచిక 47 | హైదరాబాద్ | 18-2-63 | సోమవారం | 4 పేజీలు 7 నయాపైసలు

102260

శ్రీ కైలాస శిఖర ఆరోహణకు బాల బాలికల బృందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17: గర్వాల్ పర్వతశ్రేణిలోగల శ్రీ కైలాస శిఖరాన్ని ఈ వేసవిలో ఎక్కేందుకు 7 గురు బాలురు, ఐదుగురు బాలికల బృందాన్ని గుజరాత్‌లాని పర్వతమీద పర్వతారోహణపట్ల సిద్ధంచేస్తున్నది. ఈ శిఖరం ఎత్తు 22742 అడుగులు.

ఈ బృందం యీ పరువులోనేకల మేరు, వానుకి, స్వర్గారోహణ శిఖరాలు ఎక్కడానికి గూడా ప్రయత్నిస్తుంది.

రెండంతస్తుల బంగళాలు అమ్మకం

ఫీల్‌ఖానాలో రంగాచారి దర్వాజా యెదురుగా కొత్తగా నిర్మించబడ్డ రెండంతస్తుల బంగళాలు 4 అమ్మకానికి వున్నవి. ఈ బంగళాలలో నవీన సౌకర్యములు (ఫ్లష్‌బాట్, లైటింగ్, నల్లా, మొదలైనవి) కలవు. వివరములకు యీ క్రింది ఎడ్రెస్ వారిని కలుసుకొని సంప్రదించవచ్చు.

ఇట్లు
రుద్రంగి సాంబయ్య
లక్ష్మి భవన్, ఫీల్‌ఖానా
హైదరాబాద్. ఫోన్: 5175.

పార్లమెంటరీ అసెంబ్లీ నియోజక వర్గాల ఉపఎన్నికలు

అవాంతర పరిస్థితి కొనసాగాలిసిందే

ఏ క్షణంలో ఏమిజరుగుతుందో చెప్పలేమని ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

దేశంలో ప్రస్తుత అవాంతర పరిస్థితి కొనసాగవలసిందేనని, మనం దీనికి భిన్నమైన చర్యను తీసుకున్నచో అతిప్రమాదకర పరిస్థితుల కొనితెచ్చుకున్న వారమవుతామని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

ప్రస్తుతం సరిహద్దులలో యుద్ధం కొనసాగకున్నా పరిస్థితి భద్రంగా లేదు. ఏ క్షణాన ఏమైనా సంభవిల్లవచ్చు- అందువల్ల అత్యవసర పరిస్థితిని ఎత్తివేయడానికి వీలులేదని ప్రధాని నెహ్రూ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని కొనసాగించినటుల ప్రకటిస్తే దేశప్రజలలో నిర్లక్ష్యభావం పెరగడమేకాక ఇయటి దేశాలవారు గూడా మనం ఇప్పటి పరిస్థితిలో పరిపెట్టుకున్నామని, ఇక భారతీయులకు పైనామువుమ ఎదుర్కొనవలసిన అవసరం లేదని తలచకతంకర్దు అని ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా మరియు ఇండియా ఇంటర్ నేషనల్ సెంటర్ ఏర్పరచిన గోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పై విధంగా వివరించారు.

"అత్యవసర పరిస్థితిని ఎత్తివేయాలనే వారు మనదేశం ఎట్టి ప్రమాదస్థితిలో ఉన్నదో మరచిపోతున్నట్టున్నారు. వీరే అప్పుడు ప్రజలు దురాశ్రమణ ప్రమాదాన్ని మరచిపోతున్నారని చెప్పారు" ప్రధాని.

భారత రక్షణ చట్టం మరియు దాని నిబంధనలు పత్రికలకు, వార్తా సంస్థలకు వర్తించకుండా నడపించాలని చేసిన సూచనను ప్రధాని నిరాకరించారు ఈనిబంధనలుఅందరికీ వర్తిస్తున్నప్పుడు అసాధారణమైన వారికిమాత్రమే పత్రికలకు ఇవి వర్తించరాదనడం సరిగా లేదన్నారు.

పత్రికలపై గుత్తాధికారంఉన్నదని, గొలుసు పత్రికలు, గుత్త పత్రికలు పెద్ద పరిశ్రమలుగా తయారయినవని ఇట్టి స్థితిలో ఒక స్వతంత్రమైన సరిహద్దులేకవ్యక్తిగల్పేచ్ఛ అట్టిపత్రికలకు గూడా ఉండాలని కోరడం కాంక్షనియం కాదన్నారు వీరు. ఒకవేళ వార్తాపత్రికలుఒక గ్రూపుయొక్క అభిప్రాయాలనే ప్రతిబింబిస్తూ ఉంటే వాటిని స్వతంత్రమైన వార్తాపత్రికలని అనలేమన్నారు. భారతదేశం విశాలదేశం కావున పాఠకులసంఖ్య గూడా అధికమైనందున గొలుసు పత్రికలు, గుత్త పత్రికలు ఉండవచ్చుననే వాదనతో తాము ఏకీభవించజాలమని అట్టి అభివృద్ధి నష్టకరమని, అలాంటి పత్రికల పోషిస్తపాంచరాదన్నారు, పత్రికలు సులభము, సరళమైన భాషను వాడాలని, అప్పుడే అవి అభివృద్ధి చెందుతాయన్నారు ప్రధాని నెహ్రూ.

ఎలుగుబంటు వాతపడిన దంపతులు

అలహాబాద్, ఫిబ్రవరి 17

కాంపాతిల్లాలో కలీంగార్ కోటకు అరుమైళ్ళ దూరంలోగల సెహ్నాఆడవిలో కట్టెలు కొట్టడానికి వెళ్ళినగ్రామస్తుని భార్యపై ఎలుగుబంటుపడి చంపివేయగా దానితో పోరాడ ప్రతీకారం తీర్చుకుంటామనుకున్న ఆ గ్రామస్తుడు గూడా అపమృత్యువు పాలయినాడు.

భార్యాభర్త లిద్దరు కట్టెలుకొట్టడానికి అడవికి వెళ్ళారు. భార్య ఒక చెట్టు నీడన విశ్రమిస్తుండగా ఎలుగు గొడ్డు పైబడి చంపివేసింది. ఆ ఆరుపులవిని భర్త అటికి ఎలుగుబంటుపైబడి గొడ్డలితో వరుసగా అది ఆతని మొహంపైబడి రెండు కండ్లను ఊడతెరికి చంపివేసింది.

బికనీర్ ప్రాంతంలో దొంగల ముఠా

ఒకర్ని చంపి ముగ్గురిని లేవనెత్తుక వెళ్ళిన సంఘటన

బికనీర్, ఫిబ్ర 17

ఇక్కడికి 80 మైళ్ళ దూరంలోగల కర్ణసార్ పుగల్ గ్రామంలో ఒక కుటుంబ సభ్యుని చంపి ముగ్గురిని అపహరించుకొనివెళ్ళిన దొంగల ముఠాకయి మూడు పోలీస్ బృందాలు వెతుకుతున్నాయి

ఈ దొంగల ముఠా వాయకుడు కాకుర్ తేజ్‌సింగ్, ఈతను ఈగ్రామములోని బన్నిలాల్ దొగ్గా ల్లు ఎక్కడ అని విచారించాడట. తన ముఠాతో ఆతనిఇంటికివెళ్ళి తలుపుపై గుద్దగా బన్నిలాల్ వచ్చి తలుపు తీయగానాకనిపి చాల్చిరంపి ఆతనివేళ్ళ కొడుకును మరొకరని ఎత్తుకొనివెళ్ళ బన్నిలాల్ కూతురుగల పక్క గ్రామానికి వెళ్ళి అమెనుగూడా తేవనెత్తుక వెళ్ళారట.

ఈదొంగల ముఠా తమవెంట ఈ గ్రామానికి చెందిన కొన్ని ఒంటెలు తీసుకొనివెళ్ళారట. ఈ దొంగలగుంపు పాకిస్తాన్ నుండి వచ్చినదని తెలుస్తున్నది.

రాష్ట్రాల వ్యవసాయ కార్యక్రమాలు

నికరపరచేందుకు కేంద్రం నుండి అధికార బృందాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వాంగం, సమాజాభివృద్ధి, సహకార శాఖలు ప్లానింగు కమిషన్ సీనియర్ అధికారులు ఐదు టీములు త్వరలోనే రాష్ట్రాలు గూడా ధామలకువెళ్ళి 1963-64 సంవత్సర వ్యవసాయ కార్యక్రమాల నికరపరచగలవు.

ఈ టీములు జిల్లా, బ్లాకు, గ్రామ స్థాయిలలో వివిధ వ్యవసాయ కార్యక్రమాల అమలును పరిశీలించి, ఈ కార్యక్రమాల అమలులోగల వాస్తవ ఇబ్బందులు, అవరోధాలు ఏమిటో గ్రహిస్తాయి. వాని నిర్మూలనకు తగు సూచనల చేస్తాయి.

ఈ అధికార బృందాలు రాష్ట్ర ప్రభుత్వాలతో జరిపే మరి సంప్రదింపులకు ప్లానింగ్ కమిషన్ సభ్యులు ఆ శాఖల మంత్రులు హాజరవుతారు. ఏప్రిల్ మధ్యకాలంవరకు ఈటీములు తమ పనిని పూర్తిచేస్తాయి. ప్రతిబ్లాకు స్థాయిలో అభ్యుదయకరమగు రైతుల సహకారాన్ని సంపాదించి వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతుల ప్రవేశపెట్టడానికి, ప్రచారంలోకి తేవడానికి కృషి జరుగుతుంది

కొండభాగం కూలి గ్రామం ధ్వంసం

ఏథెన్స్, ఫిబ్ర 17

మంచు తుఫానువల్ల కొండభాగం కూలిపడి ఒక గ్రీకు గ్రామం పూర్తిగా ధ్వంసమైంది.

ఈ గ్రామంలో 195 మంది అదృష్టవశాత్తు ప్రమాదంలో చిక్కుకొనకుండా ప్రాణాలు దక్కించుకొని బయటపడ్డారు. ఒక నెల రోజులలోగా పర్వతభాగం కూలి ధ్వంసమైపోయిన గ్రామాలలో ఇది రెండవది

మోజాంబిఖినుండి 700 భారతీయుల ప్రయాణం

లిస్బన్, ఫిబ్ర 17

మోజాంబిఖ నుండి బహిష్కరింపబడిన 700 భారతీయులు నేడు లోరంకోమార్క్యూస్ నౌకలో స్వదేశానికి ప్రయాణమైనారు మరో 10 మంది భారతీయులు త్వరలోనే మంది బయలుదేరారు. వీరిని కలుపుకొని మోజాంబిఖ నుండి భారతీయులనిష్క్రమణ దాదాపు పూర్తి అయినట్టేనని భావించబడుతున్నది.

సిరియామంత్రి మండలి పునర్ నిర్మాణం

డెమాస్కస్, ఫిబ్రవరి 17

ఆర్థిక మంత్రులు రాజీనామా ఇవ్వడంవల్ల సిరియా మంత్రి మండలి నేడు పునర్ నిర్మింపబడింది. రాజీనామా ఇచ్చిన ఆర్థిక మంత్రులు విద్యా, ఆర్థిక, సాంఘిక వ్యవహారాలు, భూసంస్కరణల, సమాచార, ఆహార,ఆరోగ్యశాఖలవారు ఈశాఖలు మంత్రిమండలిలోని మిగతా సభ్యులకు పంచబడినవి.

మార్చి ఏప్రిల్ నెలల్లో జరుపుటకు నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

ఆరు పార్లమెంటరీ నియోజకవర్గాలు, 28 అసెంబ్లీ నియోజకవర్గాలలో జరుపవలసిన ఉపఎన్నికల ఇంకా అవసరమైన పని లేదని భారత ప్రభుత్వంతో సంప్రదించినమీదట ఎలక్షన్ కమిషన్ నిర్ణయించింది. అత్యవసర పరిస్థితిప్రకటించిన నాటినుండి నేటివరకు పరిస్థితులు కొంత అభివృద్ధి చెందినందున ఈ ఉపఎన్నికల అవసరం అవసరం లేదన్న అభిప్రాయానికివచ్చడమైంది.

ఈ ఉపఎన్నికల జరుపడానికి వచ్చే రెండుమాసాలు చాలా అనుకూలమైనవని, అందువల్ల ఈరెండు నెలల్లో పైనియోజకవర్గాలలో ఉపఎన్నికల జరుపడానికి తగుచర్యలు తీసుకోబడుతున్నాయని ఒక పత్రికా ప్రకటనలో వివరించబడింది. మార్చినెలలో పామినేషన్లు ఉపసంహరణలు పూర్తి చేయబడి ఏప్రిల్ తొలి భాగంలో పోలింగ్ పూర్తి చేయబడుతుంది.

ఉత్తర ప్రదేశ్‌లో మూడు, గుజరాత్, మధ్యప్రదేశ్, మైసూర్ లోఒకటి చొప్పున పార్లమెంటరీ ఉపఎన్నికలు, అస్సాంలో 7, పశ్చిమ బెంగాల్‌లో నాలుగు, కేరళ,మధ్యప్రదేశ్, ఒరిస్సాలో మూడు చొప్పున మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్‌లో 3 చొప్పున, ఆంధ్రప్రదేశ్, బిహార్, మద్రాస్, మైసూర్‌లలో ఒకటి చొప్పున అసెంబ్లీకి ఉపఎన్నికలు జరుగాల్సిఉన్నవి.

బగ్దాద్ వీధులలో చెదురు మదురుగా కాల్పులు

బగ్దాద్, ఫిబ్ర 17

కాశిం ప్రభుత్వంలో పని చేసిన ముఖ్యులు మరియు కమ్యూనిస్టులకోసం బగ్దాద్ పట్టణంలో నిన్న పోలీసులు సైనికాధికారులు గాలించారు. నిన్న వీధులలో చెదురు మదురుగా రైఫిల్ మరియు మెషిన్‌గన్ కాల్పులు వినవచ్చాయి. బగ్దాద్ నుండి పారిపోవడానికి ప్రయత్నించిన కాశిం ప్రభుత్వ పీపుల్స్ కోర్టు సైనిక ప్రాసిక్యూటర్ కర్నల్ మజీద్ మహ్మద్ అమిన్ ను ప్రజలు దొరికించుకొని చంపివేశారు.

ఇక్కడి సోవియట్ రాయబార కార్యాలయరి మంది ఇద్దరు దౌత్య ప్రతినిధులు మాస్కో వెళ్ళారు.బహుశః ఇరాక్‌లో కమ్యూనిస్టులకు వ్యతిరేకముగా కొనసాగుతున్న హింసాకాండపై మాస్కో ప్రభుత్వంతో సంప్రదించి రాగలరని తలచబడు తున్నది.

చైనాలో కాటక పరిస్థితులు

హాంకాంగ్, ఫిబ్రవరి 17

చైనాలో క్విన్‌హో,హుపె,కైంగ్‌సు, అన్‌హ్వా రాష్ట్రాలు తీవ్రమైన కాటక పరిస్థితులకు గురైనవని పెకింగ్ రేడియో నేడు వెల్లడిచేసింది.

ఈరాష్ట్రాలలోని చాలా ప్రాంతాలలో గడచిన రెండు మాసాలనుండి వర్షాలే లేవట. కొన్నిచోట్ల పాగడానికి నీరు దొరకడంలేదని రైతులు నైవేద్యం చేయడానికి సాధ్యపడటంలేదని ఈ రేడియో తెలిపింది.

సరిహద్దు వివాద శాంతియుత పరిష్కారం

ఉభయపక్షాలు సమవంతత్వమైనవని బెండిక్టోవ్ ప్రకటన

త్రివేంద్రమ్, ఫిబ్రవరి 17

తమ సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకొనేందుకు ఇండియా—చైనా ప్రభుత్వాలు సమర్థమైనవని తాము భావిస్తున్నటుల భారతదేశంలోని సోవియట్ రాయబారి ఐ. బెండిక్టోవ్ పేర్కొన్నారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులు సరిహద్దు వివాద పరిష్కారంలో రష్యా తన సుహృద్భావాన్ని వినియోగించగలదా? అని అడుగగా సోవియట్ రాయబారి పైసమాధానాన్ని ఇచ్చారు. సరిహద్దు వివాదం ఉత్పన్నమయితే రష్యా అట్టి వివాదపరిష్కారానికై యుద్ధానికి దిగగలదా? అన్న ప్రశ్నకు శాంతియుత పద్ధతులు సంప్రదింపులద్వారా పరిష్కారం కావాలని సరిహద్దువివాదాలుఉంటాయనిమేము భావించమన్నారు. రష్యా విదేశాంగ విధానానికి ప్రాతిపదిక సహజీవనము అన్నివివాదాల శాంతియుతరీతిగా సంప్రదింపులద్వారా పరిష్కరించుకోవడమేనని వివరించారు.

భారతదేశంతోగలసరిహద్దువివాద పరిష్కారానికి చైనా అవలంబించిన విధానాన్ని రష్యా సమర్థిస్తుందా? అన్న ప్రశ్నకు కృశ్చేవ్ ఈ ప్రశ్నకు చెప్పిన సమాధానానికన్నా తాము అధికంగా చెప్పగలిగేదేమీలేదన్నారు.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ గత డిసెంబర్ 12 వ తేదీన ఇండియా-చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావిస్తూ ఈ రెండు దేశాలు త్వరలో ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోగలవని ఆశించారు.

నాసర్‌కు ప్రధాని నెహ్రూ సందేశం

ఏప్రిల్ నెలలో పెకింగ్‌కు అలిసబ్రి ప్రయాణం?

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

భారత విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ ప్రసిడెంట్ నాసర్ ను కలసి ప్రధాని నెహ్రూ పంపిన సందేశాన్ని అందచేసినటులనేడు ప్రకటించబడింది.

ఆర్. కె. నెహ్రూ ప్రసిడెంట్ నాసర్‌తో నిన్న గంటన్నర సేపు కలిశారు. వీరి సమావేశంలోఇండియా-చైనా సరిహద్దు వివాదపు తాజా పరిణామాలు చర్చింపబడినవని తలచబడుతున్నది. భారత విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి నేడు బెంగ్లూర్ వెళ్ళారు.

ఆర్. కె. నెహ్రూ ఐక్యఅరబ్ రిపబ్లిక్ కార్యవర్గ సమితి కైరో మెక్‌అలిస్టరిని కలసి సంభాషించారు గూడా. ప్రసిడెంట్ నాసర్, ఆర్.కె. నెహ్రూ ప్రపంచ సమస్యలను, ఇరాక్‌లో ఈ మధ్యజరిగిన విప్లవాన్ని గూర్చి మాట్లాడారని అభిజ్ఞవర్గ లు సూచిస్తున్నవి.

ఢిల్లీకి ఈజిప్టుమంత్రి ముస్తఫా ఖలీల్ రాక

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

ఐక్య అరబ్‌రిపబ్లిక్ కమ్యూనికేషన్స్ మంత్రి ముస్తఫా ఖలీల్ నేటి ఉదయం భారతదేశంలో పన్నెండు రోజుల పర్యటనకై ఇక్కడికివచ్చారు. వీరికి అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మనుభాయిషా స్వాగతము చెప్పారు. ముస్తఫాఖలీల్ వెంట ఈజిప్షియన్ రైల్వేలు రైల్వే రెక్టర్ మహ్మద్ అబ్దుల్ సలాం, నౌకా రవాణా రైల్వే రెక్టర్ జనరల్ మహ్మద్ లోతివచ్చారు.

ఈజిప్టు కమ్యూనికేషన్స్ మంత్రి ఖలీల్ రేపు రాష్ట్రపతిని ఉపరాష్ట్రపతిని ప్రధానిని కలుస్తారు. ఇంకావీరు భారత కమ్యూనికేషన్స్ మంత్రి జగజీవన్‌రామ్, రైల్వేమంత్రి సర్దార్ స్వర్ణసింగ్, అంతర్జాతీయ వాణిజ్యమంత్రి మనుభాయిషాను కలుస్తారు.

ముస్తఫా ఖలీల్ ఆతనిబృందము తమ భారతపర్యటనలో కలకత్తా ఆసన్‌సోల్, మద్రాస్, బెంగ్లూర్, హైదరాబాద్, బొంబాయిల దర్శించి మార్చి ఒకటవ తేదీన కైరోకు ప్రయాణమవుతారు.

త్వం వివక్షతను చూపుతున్నదని ప్రస్తుత అవాంతర పరిస్థితి అంతమైన తర్వాత పంజాబీ రాష్ట్ర సాధనకు ఉద్యమము కొనసాగగలదని మరోతీర్మానములో తెలుపబడి ది.

ఇండియా-చైనా సరిహద్దు వివాదపరిష్కారానికి కొలంబో ప్రతిపాదనలే అనువైనవని ఐక్యఅరబ్ రిపబ్లిక్ భావిస్తున్నటుల ఈజిప్టు నాయకులువ్యక్తం చేశారు.

బహుశః ఏప్రిల్ నెలలో అలిసబ్రి పెకింగ్‌కు వెళ్ళి కొలంబో ప్రతిపాదనలపై చైనా నాయకులతోసంప్రదించవచ్చు.

దక్షిణాఫ్రికాలో జాతి వివక్షత

జోహాన్స్‌బర్గ్, ఫిబ్ర 17

జోహాన్స్‌బర్గ్,కేప్‌టౌన్‌లలో భారతీయులు నివశించే పలు ప్రాంతాలు వెళ్లవారు నివసించడానికై ఉద్దేశింపబడిన ప్రాంతాలుగా ప్రకటించబడినవి.

ఐనా ఇంతవరకు భారతీయులు తాము చిరకాలముగా ఉంటున్న ఈ ప్రాంతాల ఖాళీచేయలేదు. చేయదలవడం లేదుగూడా కేప్‌టౌన్‌లో భారతీయులు నివసించే ప్రాంతాల విషయం గూడా ఇంతే. ....—

నల్లగొండ జిల్లాలో రక్షణనిధి వసూళ్లు

నల్లగొండ, ఫిబ్ర 17

నల్లగొండ జిల్లాలో రక్షణనిధికి రూ. 10.46 లక్షల నగదు, 2570 గ్రాముల బంగారము వసూలు అయినట్లు అధికారశ్రీ శ్యా తెలుస్తున్నది.

సూర్యాపేట,భువనగిరి, నల్లగొండ పాఠశాలలో యీనెల 20, 24 26 తేదీలలో దృఢకాయులైన యువకులను సైన్యంలోకి చేర్చుకోవటం జరుగుతుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రకటించారు. మునుగోడు పమితిలోని పుట్టపాక గ్రామములో మంచినీటి నూతుల కార్యక్రమాన్ని శాస్త్రీయ కార్యాలకు చెందిన 50 మంది సభ్యులు అమలుకుతీసుకొన్నారన్నారు. మైనర్ యిరిగేషన్ వర్క్సుకు సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు అమలు జరుపుటకు నల్లగొండ జిల్లాలోని శాస్త్రీయ కార్యాలకుల సభ్యులు ముందుకురావడం గమనార్హమన్నారాయన. —....

ఉప్పు నీటి నుంచి మంచినీరు తయారీ

వాషింగ్టన్, ఫిబ్ర 17

అమెరికాలో నీటి కొరతను ఎదుర్కొంటున్న పెద్ద పట్టణాలలో కొన్నిటికి త్వరలోనే ఉప్పునీటి నుంచి మంచి నీరు తయారు చేసుకొనే పద్ధతి వల్ల ఈ కొరత కొంత వరకు తీరవచ్చును.

అమెరికా ప్రభుత్వ దేశీయాంగ శాఖలో అండర్ సెక్రటరీ (సహాయ మంత్రి) జేమ్స్ కె. కార్ సోమవారం (12వ తేదీ) వాడు కాంగ్రెసు శాఖలకు ఉప సమాం ఎదుట సాక్ష్యమిస్తూ ఉప్పునీటినిమంచినీరుగా మార్చుటానికి అయ్యే ఖర్చు, ముఖ్యముగా పసిఫిక్ పైభుజి కోస్తా ప్రాంతంలో ఇందుకు అయ్యే ఖర్చు, చాల దూర ప్రదేశాల నుంచి మంచి నీరు తెచ్చుకొనటానికి అయ్యే ఖర్చుకంటే ఎక్కువ లేదని తెలిపారు.

కాంగ్రెసు శాఖలకు అంతరంగిక వ్యవహారాల సంఘంఎదుట శ్రీకార్ ఇలా ఇట్లాచెప్పారు: "ఉప్పునీటినుంచి మంచి నీటిని తయారుచేసే యంత్రాల మీద ఈవనికిఅయ్యే ఖర్చు నగరాలకు, పారిశ్రామిక అవసరాలకు కావలసిన నీటి సౌకర్యం మామూలుపద్ధతుల్లో కల్గించటానికిఅయ్యే ఖర్చుకిమధ్య తేడా తగ్గిపోతున్నది."

అయితే, అమెరికాలో పొలాల సాగుకు కావలసిన నీటిని ఈకొత్త పద్ధతిలో గిట్టుబాటుగా తయారు చేయగల మార్గం "ఇంకా కనిపించలేదు" అన్నారాయన.

కాగా బ్రిటిష్‌కు,పశ్చిమదేశాలకు కావలసినమంచినీటిని గిట్టుబాటుగాతయారు చేసే మార్గం మాత్రం లభించింది అన్నారు శ్రీ కార్.

తమ శాఖవారి ఈ అభిప్రాయానికి కారణం ఏదో ఒక్క రోజులో మెరుపులా కల్గిన కొత్త ఆలోచన కాదని, గడ పదిసంవత్సరాలుగా జరిగిన పరిశీలనతమ ఈఅభిప్రాయానికి ఆధారమని ఈ అమెరికన్ అధికారి చెప్పారు.

పెద్ద పెద్ద థర్మల్ విద్యుత్శక్తి యంత్రాలను, ఉప్పునీటిని శుద్ధి చేసే యంత్రాలను కలిపి వేయాలిటులేసినట్టయితే. ఇంధనానికి అయ్యేఖర్చుకలిసి వస్తుందనీ, అప్పుడు ఇది చౌకగా గిట్టుతుందని చెప్పారు.

అక్కడఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తి అమ్మకంవల్ల వచ్చే ఆదాయంతో ఈ ఖర్చు కొంతవరకు కలిసి వస్తుంది.

ఈ రెండు రకాల యంత్రాలకు-ఉదాహరణకి ఒక 50,000 కిలోవాట్ల విద్యుత్ యంత్రాన్ని, 1,00,00,000 గ్యాలన్ల మంచినీటిని తయారు చేయగల యంత్రాన్ని కలిపి నెలకొల్పితే 1000 గ్యాలన్ల నీటికి 82 సెంట్ల రేటువగిట్టుతుందని ఆయన అంచనావేశారు. కొన్ని ప్రాంతాలలో ఇప్పుడు మంచి నీటికి అవుతున్న ఖర్చుకంటే ఇదే తక్కువగా ఉరిటురిది. పెరుగుతున్న ప్రపంచజనాభాకు నీటికొరతరాకుండా చూచే మార్గాల అన్వేషణలో తమ శాఖ స్వప్రయత్నాలు చేసూనేఉన్నదని శ్రీ కార్ చెప్పారు.

స్వర్ణకారుల పునరావాసానికై కోటి రూపాయలు

ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డు నుండి ఇప్పించాలని అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్ర 17

జంట నగరాలలోని 8 వేల స్వర్ణకారుల పునరావాసానికై ఖాదీ మరియు గ్రామపరిశ్రమల బోర్డు నుండి కోటి రూపాయలు ఇప్పించాలని హైదరాబాదు, సికింద్రాబాదు నగరాల స్వర్ణకారుల సదస్సు నేడు ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సదస్సుకు దేవేంద్రపురి గోస్వామి సోషలిస్టు మున్సిపల్ కార్పొరేటర్ అధ్యక్షత వహించారు. దీనిలో శ్రీ వి. రామచంద్రరావు ఇండిపెండెంట్ ఎం.ఎల్.ఎ. ప్రసంగించారు. ప్రభుత్వానికి తమ ఇబ్బందుల తెలుపుకొని ప్రత్యామ్నాయ వృత్తుల చూపుమని కోరేందుకై రాష్ట్ర శాసనసభ యొక్క ఈ బడ్జెట్ సమావేశ సందర్భంగా అసెంబ్లీ వరకు నగరంలోని స్వర్ణకారులు వారి కుటుంబాలు ఊరేగింపునకు తీసుకొని వెళ్ళాలనిగూడా ఈ సదస్సు నిర్ణయించింది.

వచ్చేనెల ఇరవయవ్వా పెద్దఫాయాలో స్వర్ణకారుల సభను జరుపాలని గూడా ఈ సదస్సులో నిర్ణయం తీసుకొనబడింది. ప్రభుత్వానికి ఒక మెమొరాండాన్ని సమర్పించేందుకు స్వర్ణకారుల పేర్లను అతనివివరాలను సమాచారేసుకొనడానికి నగరంలో బాల్గు కేంద్రాలు ఏర్పరచబడుతవి. వర్తుత్వం బంగారుకంట్రోలు నిబంధనలు అమలు పరచిన తర్వాత ఈ వృత్తిలో ఉన్నవారి ఇబ్బందులు ఎలా పెరిగాయో సదస్సులో పాల్గొన్న ఉపన్యాసకులు తమ అనుభవాలలో వివరించారు.

స్వర్ణకారుల ప్రతినిధి వర్గం రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆర్థిక మంత్రిని కలసి ఈ వర్గీయుల ఇబ్బందులు నివేదించగలదు.

రాబర్ట్సు గంజ్-గర్వా రోడ్డు మధ్య రైల్వే లైను

అక్టోబర్ వరకు నిర్మాణం పూర్తి

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

రాబర్ట్సుగంజ్ మరియు యు. పి. లోని గర్వా రోడ్డు మధ్య 101 మైళ్ళ రైల్వే లైను వేయబడటంతో వచ్చే నవంబర్ నెల నుండి బిహార్ వచ్చిన బెంగాల్ బొగ్గుమరియు సరుకులఉత్పత్తి రాష్ట్రాలకు పంపడంలో ఎక్కువ సౌకర్యం ఏర్పడుతుంది.

మొగల్ సరాయ్ రైల్వే జంక్షనుమ కలుపుతూ ఈ రైల్వే లైను నిర్మాణం వచ్చే ఆగస్టులో పూర్తికాగలదు. 8.170 మిలియన్ టన్నుల లైన్ నిర్మాణం జరుగుతున్నది.

బెల్‌గ్రేడ్‌కు ఆర్. కె. నెహ్రూ రాక

బెల్‌గ్రేడ్, ఫిబ్ర 17

యుగోస్లావియా అధ్యక్షులు మార్షల్ టిటోకు ప్రధాని నెహ్రూ నుండి సందేశం తీసుకొని భారతవిదేశ వ్యవహారాల మంత్రాంగ కార్యదర్శి ఆర్. కె. నెహ్రూ ఇక్కడికి వచ్చారు.

బెల్‌గ్రేడ్‌లో వీరు మూడు రోజులుంటారు. యుగోస్లావ్ అధికారులతో ఉభయ దేశాలకు ప్రయోజనకరమైన అంశాలపై వీరు సంప్రదిస్తారు.

జాతీయ ప్రభుత్వానికి సిక్కుల అండదండలు

సరిహద్దులలోని ప్రజలకుఉదారంగా ఆయుధాల లైసెన్సుల ఇవ్వాలని సూచన

గురుఅర్జున్ దేవ్ నగర్, ఫిబ్రవరి 17

చైనా దురాక్రమణ వల్ల ఏర్పడిన పరిస్థితిలో ఎట్టి అవసరానికయినాఆదుకొనేందుకు జాతీయ ప్రభుత్వానికి సిక్కుల మద్దతు పూర్తిగా ఉంటుందని రెండు రోజులపాటు ఇక్కడ జరిగిన 14 వ లఖిల భారత అకాలి మహాసభ ప్రకటిస్తూ తీసుకున్నది.

సంత్ ఫతే సింగ్ గ్రూపు ఏర్పాటు చేసిన ఈసభ ఒక తీర్మానముద్వారా ప్రభుత్వాన్ని సిక్కులు పూర్తి బలపరుస్తున్నారని యెట్టిత్యాగాలకైనా చేసి మాతృదేశ స్వాతంత్ర్యాన్ని కాపాడగలరని ప్రకటించింది.

పంజాబ్—రాజస్థాన్‌లలోని సరిహద్దు ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వం ఆయుధాలు ధరించడానికై ఉదారముగా లైసెన్సుల ఇవ్వాలని గూడా ఈ సభ కోరింది.

ఈ సభ మరో తీర్మానముద్వారా సంత్ ఫతేసింగ్ సిక్కులను విచ్ఛిన్నకరమైన నాయకత్వం నుండి కాపాడినందుకు అభినందించింది. సంత్ ఫతేసింగ్ నాయకత్వాన్ని బలపరచింది.

పంజాబీ సూబాను ఏర్పరచకప్రభుగోలక సంఘటితత్వాన్ని కాపాడగలరని ప్రకటించింది.

నైవేలీ విద్యుత్కేంద్ర విస్తరణకు రష్యాతో భారత్ ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

తమిళ నాడు రాష్ట్రంలోని నైవేలీవద్ద విద్యుత్కేంద్రాన్ని విస్తరించేందుకు రష్యాతో నిన్న భారత ప్రభుత్వం ఒప్పందము మీద సంతకాలు కావించింది.

రష్యా సహకారంతో నిర్మించబడిన నైవేలీ విద్యుత్కేంద్రం ప్రస్తుతపు 250 మెగావాట్లనుండి 400 మెగావాట్ల ఉత్పత్తికి మూడో ప్రణాళికలో విస్తరించబడుతుంది. ఇందుకు 16 కోట్ల వ్యయం కాగలదు.

నేడు రష్యాతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ విస్తరణకై రష్యా 1174 టన్నుల ఉక్కు సప్లయి చేస్తుంది.

మద్రాసులో వెండి బంగారు దుకాణాల మూసివేత

మద్రాసు ఫిబ్ర 17

స్థానిక కంపాలుల సంఘం విజ్ఞప్తి మన్నించి నిన్న మద్రాసులో వెండి దాదాపు 800 వెండి బంగారు దుకాణాలు మూసివేయబడ్డాయి. నగరములో యిప్పుడు లక్షరజాతయారీ దాదాపు స్తంభించిపోయిందని ఒక ప్రతినిధి తెలియజేశాడు.

ఒక్క మద్రాసు వెండి బంగారు దుకాణాల క్రిందనే 10 వేలమంది కంపాలులు పనిచేస్తున్నారు. తిరుచిరాపల్లిలో యింతకు ఐదురెట్లు కంపాలులున్నారట.

ఖమ్మంలో నేత్ర వైద్య శిబిరం ముగింపు

డా॥ శివారెడ్డి ప్రభృతులకు రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. చే బహుమతి ప్రదానం

(స్వ. వి)

ఖమ్మం, ఫిబ్ర 17

ఖమ్మం పట్టణం గత నెలరోజులుగా జిల్లా స్థాయిలోవిస్తృత ప్రాతిపదికపై నిర్వహింపబడిన నేత్ర వైద్య శిబిరం ముగింపు సభ యీనెల 14వ తేదీన స్థానిక వర్తక సంఘ కార్యాలయంలో జరుపబడింది. సభకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ కె. వెంగళరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర జల విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జిల్లా మెడికల్ ఆఫీసరు డా॥ మొహమ్మద్ గౌస్ రిపోర్టు చదివినారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఆర్. జుల్లా నయీద్ ఈ సందర్భంగా ప్రసంగించారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ నేత్ర వైద్య శిబిరమును విజయవంతంగా నడిపించుటకు డా॥ శివారెడ్డి గారిని, వైద్య బృందాన్ని హృదయపూర్వకముగా అభినందిస్తున్నామని అన్నారు. వెల్లూరులో డా॥ మోదిన్ గారి ఆధ్వర్యంలో ఒక శిబిరం లోగడ నడిపామని, ఖమ్మంజిల్లాను వెనుకబడిన ప్రాంతంగా అంటారు కాని యదార్థానికి జిల్లా అభివృద్ధి పందుతున్న జిల్లాగా తాము భావిస్తున్నామన్నారు. పాఠ్యమైనంతవరకు వర్షాలందరికీ హెచ్చు సౌకర్యాలు కలిగించడమే ప్రజా స్వాస్థ్యంలో ప్రభుత్వ ఆశయం. రాజులు, నవాబులు కాలం పూర్తిగా అంతరించింది. తరువాత భూస్వాముల యుగం కూడా అంతరించింది. ధనవంతులు తమ ధనం శాశ్వతంగా వుంటుందని ఎప్పుడూ భావించరాదు. వారు ఒక కాపలాదారులు. ధర్మకర్తలుగా మాత్రమే వుంటారు. ధనాన్ని ఒక పథకాన్నుసరించి ఖర్చుపెట్టడం అలవర్చుకోవలసిన అవసరం యెంతైనా వుంది. సామ్యవాదవ్యవస్థాపనకు పెద్ద బాధ్యత వున్నది. పేద, ధనికవర్గాల జీవనప్రమాణాన్ని క్రమపద్ధతిన రూపొందించవలసిన అవసరం వున్నది. అందుకని ధనికులు ఈ విషయాన్ని దృష్టిలో వుంచుకోవడము యెంతైనా అవసరం.

నేత్ర వైద్య శిబిరం నిర్వహణ యివ్వబడిన ఒక పెద్ద పీఠమును మంత్రిగారు డా॥ శివారెడ్డిగారికి బహూకరించారు. శ్రీయుత డా॥ జగన్నాథరావు, డా॥ రాంమోహన్ రావుగారలకు ఫౌంటెన్ పెన్స్ బహూకరించబడినవి. విస్టర్స్ మిస్ లోయిలి, సుశీలాదేవిగారలు ఇతర బృందానికి బహుమతులు పంచి పెట్టబడినవి.

జనకమిటీ సహాయ కార్యదర్శి శ్రీ వి. తిరుమలరావుకు ఒక టిఫిన్ బాక్సు బహూకరించారు. వలంటీర్స్ సర్వీస్ నెరపిన స్థానిక కళాశాల విద్యార్థి, విద్యార్థినులకు సర్టిఫికేట్స్ యిచ్చారు. శ్రీ కంకిపాటి సత్యనారాయణరావుగారు బృందానికి, మంత్రిగారికి అతిథులకు పెద్దపీట వేశారు.

శ్రీ తిరుమలరావు కృతజ్ఞతలతో సభ ముగిసింది.

ప్రస్తుతాంశం:

ఆఫ్రికాలో నానాటికి తరిగిపోతున్న చైనా పరువు

హిందూ-చీనీ భాయీ, భాయీ అంటూ మనల్ని మోసగించిన చైనా ఆఫ్రికా ప్రజలను కూడా మోసగించాలని చైనా మొదటినుంచీ పన్నాగము పన్నింది. కాని వారి జాత్యహంకారమూ, కుచ్చితపు బుద్ధులూ బయటపడేందుకు ఎంతోకాలంపట్టలేదు. వారి కుతంత్రాలు ఆఫ్రికా ప్రజలకి అప్పుడు బాగా తెలిసివస్తున్నాయి. ఆసియా, ఆఫ్రికా దేశాల సమైక్యతను గురించి కబుర్లుచెప్పడం మకుళమే. ఆచరణలోనే బయటపడుతుంది అంతర్గతములో ఏమి ఉన్నదీనూ.

ఆఫ్రికా దేశాలు ఒక్కొక్కటి స్వాతంత్ర్యము పొందిస్తున్న కొద్దీ వీటి స్నేహం సంపాదించడానికి నులువైన మార్గంఒకటి చైనావారు కనిపెట్టారు. మాయామర్మంఎరగని యువజనులైన విద్యార్థులను ఆహ్వానించి వారికి విదేశాచర్యలు బోధించి పంపాలని వారియత్నం. తమ విశ్వవిద్యాలయాలలో చదువుకునేందుకుగాను ఆఫ్రికా దేశాల విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇస్తామని ప్రకటించారు నిజానికి అక్కడి వారికి గంపే విద్య, దౌర్జన్య తాకడలోనూ, కుతంత్రాలలోనే. పీకింగులో ఉన్న "విదేశీకార్యాలయోద్ధవ సంస్థలో" రెండేళ్ల క్రితము 250 మంది ఆఫ్రికా దేశాల విద్యార్థులు చదువుతూండేవారు కాని క్రమేణా చైనావారి అహంకార భావాలు ప్రస్ఫుటం కావడముతో వారిసంఖ్య తగ్గిపోతూ వచ్చింది. చైనాలోపాటించే జాతి విచక్షణా విధానాన్ని సహజంగా ఆఫ్రికా దేశాల విద్యార్థులు ప్రతిఘటించడము మొదలుపెట్టాయి. సర్వజాతుల సమానత్వము కోసం వారుపోరాటము సాగించారు. ఫలితంగా "కేమరూన్" దేశపు విద్యార్థులను ముప్పైమందిని వంచివేయడము జరిగింది. అప్పటి నించి, చైనావారి ప్రవర్తనపట్ల అసహ్యముతో మిగతా దేశాల విద్యార్థులు కూడా ఇంకా అనేక మంది వెళ్ళిపోయారు. అదిగాక తిరిగివచ్చి సేవన చేసిన విద్యార్థుల్లో ఒకరుచెప్పినదానినిబట్టి అక్కడి జాతి విచక్షణా విధానము ఎంత తీవ్రముగా ఉందో తెలుస్తుంది. నల్లవారు చైనా దేశపుస్త్రీలతో ఎంతమాత్రమూ కలిసి మెలిసి తిరుగరాదుట అంతేకాదు అటు చైనావారితోనూ కూడా కలిసిమెలిసి ఉండడానికి వల్లకాదట, ఇంకో విచిత్రము, మిగతా దేశాల విద్యార్థులు వెళ్ళి కొమ్కు పే దుకాణాలలో ఆఫ్రికాదేశాలవిద్యార్థులు వెళ్ళడానికి కూడా వీల్లేదట. ఇదీ-చైనావారు ప్రవర్తించేవిధానమూ, సౌభ్రాతృత్వమూనూ.

ఆఫ్రికా ప్రజలస్నేహ సద్భావాలు పెంపొందించుకునేందుకు చైనావారు చేసిన మరొకటి. "మీకదిఇస్తాం. ఇది ఇస్తాం"-అని ఊరించడం. సాధారణముగా ఇవి వాగ్దానాలేగాని ఆచరణపేర్చేవిశావు. ఇటువంటి కుచ్చుపియాలవల్ల ఎంతకాలంమభ్యపెట్టగలరు? ఉదాహరణకి, రెండేళ్ల క్రితము "గినీ" దేశానికి పదిలేటన్నుల బియ్యం ఇస్తామన్నాడు. ఉభయదేశాలమధ్య స్నేహ సత్సంబంధాలు పెంపొందించుకునేందుకై ఒక పంచకూడా కుదుర్చుకున్నారు. ఇదిశాక ఆర్థిక, సాంకేతిక రంగాలలో సహకరించుకునేందుకు వాణిజ్యం పెంపొందించేందుకు మరొకటి రెండుఒడంబడికలు కూడా కుదిరాయి. రెండవ ఒప్పందంమేరకు పడ్డీలేకుండా కొంత ఋణం కూడా ఇస్తామన్నారు. మొదటి ఒప్పందము ప్రకారం చైనావారు 5 వేల మంది నిపుణులను పంపవలసిఉంది. నిజానికి కొందరు సాంకేతికనిపుణులు వెళ్ళారు కూడాను. జాతీయ కాపడపరిశ్రమవారు నిర్మించేందుకూ తరి పేద్యంలో సహాయపడేందుకూ ఈ నిపుణులను పంపారు. కాని అంతా కలుపుకుంటే తాము వాగ్దానములుచేసినదానిలో పదోవంతుకు అంటే 500 మందికంటే వీరి సంఖ్య ఎన్నడూమించలేదు. చైనా క్రమేణా తగ్గుతూ వచ్చింది కూడానూ. చైనాలో పెద్దముందంజవేసి ప్రగతిసాధించాలకున్న పథకము తల్కిరిందుపడడమే ఇందుకుగల కారణం. సాంకేతిక నిపుణుల సంగతే ఇలా అయితే ఇక అంతర్గతం చేసిన మిగతా వాగ్దానాలసంగతి చేరే అడగనక్కర్లేదేమో. గినీ వ్యవహారము ఇలా అయింది. 1963 లో "మాలీ"తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఆ దేశానికి చైనా కొన్ని ఋణాలు ఇస్తామంది. ఇంతవరకూ వాటి ప్రసక్తే లేదు.

ఆఫ్రికా-చైనాదేశాలమధ్య సాంస్కృతిక ప్రతినిధి వర్గాలు విరివిగా వస్తూపోతూ ఉండాలని చైనా అనడంలో గల దుస్తంత్రాన్ని. కుటిలనీతిని కూడా ఆఫ్రికాదేశాలవాయకులు తన పెట్టిచేశారు-అందుచేతనే వీటి సంఖ్య నానాటికీ తీవ్రకట్టు వాగంభట్టుసామెత లవుతోంది- 1963 వ సంవత్సరములో ఆఫ్రికాదేశపు సాంస్కృతిక ప్రతినిధి వర్గాలు 220 వరకూ కమ్యూనిస్టు చైనాకు వెళ్ళాయి- 1930 లో వీటి సంఖ్య 118అయినది-అదేసమయంలో తన కనుసన్నలలో ఉన్న 446 దేశాలకు ఈ ప్రతినిధివర్గాలసంఖ్య 446 దేశాలకు పంపింది. అదేసంవత్సరం జూలై నెలలో క్రమవిరుద్ధంగా దేశములో ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న ఆరుగురు "కేమరూన్" దేశస్థులను నెట్టుకొనడం జరిగింది. గెరిల్లా యుద్ధములోనూ, విద్రోహచర్యలు సాగించడములోనూ పదివారాలపాటు పెకింగులోని నిపుణుల వద్ద తర్ఫీదుపొందినట్టు వారివద్ద నిదర్శనాలూ, ఆయుధాలు దొరికాయి- చైనాదౌర్జన్యవిధానాలనూ, ఆహంకారభావాన్ని ఆఫ్రికా దేశాల రాజకీయ వేత్తలు క్రమ క్రమముగా గుర్తిస్తున్నారు- చైనా ప్రభులపై ఆఫ్రికాదేశాలవాయకులకి అపనమ్మకము కలుగుతోందనడానికి ఒక నిదర్శనము- యునైటెడ్ నేషన్సులో కమ్యూనిస్టు చైనాకిసభ్యత్వం ఇవ్వడానికి ఆఫ్రికాదేశాలవారు వెనకటి అంతగా కుతూహలము కనబరచకపోవడమే- 1959లో యునైటెడునేషన్సులో 82దేశాలకి మాత్రం సభ్యత్వము ఉండేది- అప్పట్లో సభ్యత్వముగల 10 ఆఫ్రికా దేశాలలోనూ ఐదు కమ్యూనిస్టు చైనాకుసభ్యత్వంఇవ్వాలని బలపరచాయి- ఆ మరుసటి సంవత్సరము యునైటెడునేషన్సులో సభ్యదేశాల సంఖ్య 98కి పెరిగినప్పుడు మొత్తము 37ఆఫ్రికాదేశాలకి సభ్యత్వం ఉండేది- వాటిలో 9మాత్రము చైనాకు సభ్యత్వము ఇవ్వాలని కోరాయి- అంటే ఆఫ్రికాదేశాలలో చైనాను బలపరిచే వారిసంఖ్య పగాన్నించి మూడోవంతుకి తగ్గిపోయిందన్నమాట- 1961లో యునైటెడునేషన్సులో సభ్యత్వము గల దేశాలసంఖ్య మరో ఆరు పెరిగింది. ఆఫ్రికాదేశాల సంఖ్య కూడా రెండు ఎక్కువయింది-అయినా పెకింగు ప్రభుత్వానికి స్థానముఇవ్వాలనేవారి సంఖ్య మాత్రము ఎదుగూబొదుగూలేకుండా 9 దగ్గరే ఉండిపోయింది- చివరకి నిరుడు యునైటెడునేషన్సులో సభ్యత్వముగల 88 ఆఫ్రికాదేశాలలోనూ, 14మాత్రం కమ్యూనిస్టుచైనాకుస్థానం ఇవ్వాలని వోటువేయాయి- ఇక చైనాలోని మార్క్సిస్ట్ చాంగ్ కై షేక్ ప్రభుత్వానికి సభ్యత్వము ఉండాలనే వారి సంఖ్య ఒక్కవారిగా, 9 నిరిచి 17 కి పెరగడం ఒక విశేషం-

70కోట్లప్రజలుకల చైనాకి యునైటెడునేషన్సు సంస్థలో సభ్యత్వము లేకపోవడము నిజంగా విచారకరమైన సంగతే- కాని దీనికి బాధ్యులెవరు? చైనాజాత్యహంకారాన్ని, ఆఫ్రికాలోని ప్రభుత్వాలనికూడా ద్రోయడానికి చైనా పన్నే కుతంత్రాలనూ ఆఫ్రికా దేశాల రాజనీతిజ్ఞులు గుర్తిస్తున్నారంటే తప్పెవరిదిగిలుటవంటిభావాలకి ఆస్కారంఇచ్చిన చైనాదే ఈబాధ్యత అనక తప్పదు.

(ఆకాశవాణిహైదరాబాదుకేంద్రం వార్తావిభాగం సౌజన్యంతో.)

ఎగ్జిబిషన్ ఆవరణలోని విద్యా సంస్థలు

రాష్ట్ర గవర్నర్ సతీమణిచే సందర్శన

హైదరాబాదు, ఫిబ్ర 17

హైదరాబాదు ఎగ్జిబిషన్ ఆవరణలో నెలకొల్పబడ్డ వనిజామహా విద్యాలయము, జాతీయ పాలిటెక్నిక్ సంస్థలను రాష్ట్ర గవర్నర్ సతీమణి శ్రీమతి రాజకుమారి శ్రీ నగేష్ యిటీవల సందర్శించారు. ఎగ్జిబిషన్ సొసయిటి ఉపాధ్యక్షులు శ్రీ శంకర్ జీ, విద్యా సంస్థల ప్రధానోపాధ్యాయులు గవర్నర్ సతీమణికి స్వాగతంచెప్పి యీ విద్యా సంస్థలలోని వివిధ భాగాలను చూపి అక్కడ జరుగుతున్న కృషిని వివరించారు. ఈ సంస్థలో జరుగుతున్న కృషిపట్ల గవర్నర్ సతీమణికి సంతృప్తిని వెల్లడించారు.

ఫిజో కూతురు లండన్ ప్రయాణం

కలకత్తా, ఫిబ్ర 17

నాగా తిరుగుబాటు నాయకుడు ఫిజో కూతురు మిస్ అడినోఫిజో (29 తన తండ్రిని చూడటానికి లండన్‌కు బయలుదేరి వెళ్లింది.

మిస్ ఫిజో గతరాత్రి ఎయిర్ ఇండియా విమానంలో బొంబాయి నుంచి లండనుకు వెళ్ళడానికి ముందు) యిక్కడ దండం విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ తానెంతకాలం లండన్‌లో వుండేది చెప్పజాలనన్నారు. తన తండ్రిని కలుసుకొన్న తర్వాత యీ విషయం గురించి ఒక నిర్ణయానికిరాగలనని ఆమె చెప్పారు.

పాలేరు సమితి కార్యాలయ భవనాలు

రాష్ట్రమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డిచే శంకుస్థాపన

(స్వ. వి)

ఖమ్మం, ఫిబ్రవరి 17

రాష్ట్ర జలవిద్యుత్ శాఖామాత్యులు శ్రీ వి. వి. సుబ్బారెడ్డి ఈ నెల 14న పాలేరు సమితి కార్యాలయమూ తన భవన నిర్మాణానికి సంబంధించిన కొన్ని గదులకు శంకుస్థాపన చేశారు.

ఈసందర్భముగా విలేఖరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు. పాలేరుప్రాంతపు అధ్యక్షులు శ్రీ ఆర్. సత్యనారాయణరావుమంత్రిగారికి, అతిథులకు స్వాగతం చెబుతూ "పాలేరు సమితి కేంద్రమే విద్యుత్సరఫరాలేక అంధకారములో మగ్గుతున్నదని, ప్లాకులో జనముమైనకొన్ని గ్రామాలకయినా విద్యుచ్ఛక్తినికలగజేస్తే గ్రామీణ రైతాంగం అభివృద్ధికి యెంతో తోడ్పాటు జరుగగలదని ఇంతవరకు 5 గ్రామాలకు మాత్రమే విద్యుత్సరఫరా సౌకర్యం కలిగిందని అన్నారు.

శ్రీ వెంగళరావు మంత్రిగారని పరియంచేస్తూ శ్రీసుబ్బారెడ్డి సుప్రసిద్ధ ప్రజాసేవకులుగా, ఉత్తమ పరిపాలనా అధ్యక్షులుగా ఖ్యాతి వహించారనీ అన్నారు- ప్రజల సమస్యలను తుణ్ణముగా పరిశీలించి వాటి పరిష్కారంచక్కటి మార్గాన్ని సుసంపన్నమైన పద్ధతిలో జరుపగలరు. ఖమ్మం జిల్లాలో నిజాంకాలమువాటి కంటే ముందునుండి పాలేరు, వైరా ప్రాజెక్టులు రెండువున్నవి. వీటి తరువాతచెప్పుకోదగిన ప్రాజెక్టులేవీ నిర్మించబడలేదు. వీటి సౌకర్యం వ్యవసాయానికి వెన్నెముకలాంటిది. ఈసమస్యతున్నముగా పరిష్కరింపబడనిదే రైతుకు అభివృద్ధి లేదు. అని శ్రీ వెంగళరావుఅన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీయం. ఆనదుల్లా నయీద్ జిల్లా విషయాలను, నిర్మాణాత్మక పనులనుగురించి వివరించారు.

మంత్రి శ్రీ సుబ్బారెడ్డి తమప్రసంగములో "ఏ భవనానికై వారు శంకుస్థాపన జరిపేటప్పుడు వారు యెప్పుడూ ఒకరకమైనభయము కలుగుతుందనీ, కారణము అదిపూర్తి అవుతుందో కాదో అన్న దేనని అందురని నేనైనా నిర్మించబడిన మూతనభవనానికి ప్రారంభోత్సవము జరపడం అంటే వారు చాలాయిష్టమనివోతారు అన్నారు. ఎన్నికలకుముందు ఆవేశపోట్ల, ఆవేశభవనాలకు శంకుస్థాపన జరిపాము. అయితే అవి తరువాత నిర్మాణం జరగక యప్పటికీ పడావే పడివున్నవనీ, ప్రమాదకర శంకుస్థాపన జరిగిన ఈభవనం త్వరలో నిర్మాణము కాగలదని ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీ సుబ్బారెడ్డి సమితులవిషయమై ప్రసంగిస్తూ "ప్లాకుఆఫీసులు, తాలూకా ఆఫీసులవలె ప్రాంతీయ అధికార పరిధుల సంస్థలుగా రూపొందింపబడనున్నవి: అన్నారు. నేడుతప్పుడు అరచాలవల్ల లెక్కలవల్ల దేశానికి వర్షాలకు చాలా నష్టం జరుగుతున్నది. మనము కేవలంగ్రామాధికారులవిశ్వాసముతో పూరకుండరాదు. వారికి నిజమయిన పరిస్థితులు అర్థముకావు. పంచాయతీ కమిటీలు, సమితులపై గురుతరమైన బాధ్యతలు యేర్పడివున్నవి- మీరు వెనుకబడినవారమని నిరాశతో వుండకూడదు అని చెప్పారన్నారు.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కిష్టయ్య కృతజ్ఞతలతో సభ ముగిసింది.

రైళ్లలో అలారం గొలుసులు లాగే నేరాలు

తగ్గుముఖం పట్టేందుకు ఆగ్నేయ రైల్వే అధికారుల కృషి

కలకత్తా, ఫిబ్ర 17

గత డిసెంబరు 31వ తేదీతో ముగిసిన 9 మాసాలలో ఆగ్నేయ రైల్వేకు చెందిన రైళ్ళలోని గొలుసులను 774 సార్లు అక్రమంగా లాగటం జరిగింది. అంతకుముందు మూడునెలలలో 1025 సార్లు వాటిని లాగటము జరిగింది. దీని దృష్ట్యా అనవసరంగా రైళ్లలోనిగొలుసులనులాగే నేరాలు తగ్గుముఖము పట్టాయని అంచనా వేయవచ్చు. యీ నేరాలకు సంబంధించిన 89 కేసులలో అనుమానితులపైచర్య తీసుకోవటము జరిగింది. రైళ్ళలోని గొలుసులను లాగుటవల్ల రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించింది. ఈ అవరోధము వల్ల అనిగమన స్థానాలకు చేరుకోవడానికి 111 గంటలు అలస్యమైనది. రైళ్ళు నకాలంలో గమ్యస్థానాలకు చేరడానికి అవసరమయిన చర్యలను ఆగ్నేయరైల్వేఅధికారులుతీసుకొంటున్నారు. ఈ నేరాలు జరుగకుండా వాటిని నిరోధించుటకుయి తమతో సహకరించవలసిందని రైలు ప్రయాణీకులకు వారు ఒక విజ్ఞప్తి చేశారు.

వింతలు విశేషాలు:

అపూర్వమైన కేలెండరు గడియారం

జర్మనీ ఉత్తరానఉన్న బ్రెమెన్ నగరంలో ఒక గడియారాలదుకాణంలో యీ మధ్యనే ఒక అపూర్వమయిన వంటాగం గడియారం ప్రదర్శించారు దీనిలో రెండుపూత పూసిన రెండు రైతయత్న, బంగారుపూత పూసి వివిధ రాశిచిత్రాలక్రింద తిరుగుతూ వుండే ఒక చక్రం, అమావాస్య, పౌర్ణమి, చంద్రుని కళలు నిరూపించే ఒకచక్రం వున్నాయి. దీనివల్ల రైము, చంద్రగ్రహణం, తిథివార నక్షత్రాలు మొదలయినవి ఆధునిక వంటాగం అనవరించి తెలుస్తాయి ఈవంటాంగ పద్ధతిని 1967 నాటికల్లా ప్రవేశం అంతటా ప్రవేశపెట్టాలని యునైటెడ్ నేషన్స్ సంకల్పించింది.

ఈ గడియారాన్ని తయారు చేసిన హేన్స్‌లాంగ్ 88 ఏళ్ళవయస్సువాడు. ఇతడిగడియారాన్ని వర్ణిస్తూ, "అది జీవిత లక్ష్యం. దానినిపాడించలేకపోతే నా జీవితం ఇంతోనిరర్థకం వుండేది" అన్నాడు. దీనిని తయారు చేయడము యితడు డ్రెస్‌డెన్ నగరంలో మొదలు పెట్టాడు- కాని పశ్చిమ జర్మనీ వచ్చిన తర్వాతనే పూర్తిచేయగలిగాడు. దీని కోసంఆతడు 9,600 గంటలు వేచుతనికి తమైనకృషిచేయవలసివచ్చింది. దీనిలో అతిచిన్నవయిన 128 చక్రాలు, 4,428 "కాగ్‌టీత్"-ఫ్లేట్లు మూడు రకాల స్విచ్ పద్ధతులు ప్రవేశపెట్టి రెండు నిలోమోటార్లు ఏర్పాటు చేశాడు.

హేన్స్‌లాంగ్ డ్రెస్‌డన్‌లో గడియారాల తయారు చేయడం నేర్చుకున్నాడు. 1955లో యితడు తాను తయారు చేస్తున్న యీ గడియారపు భాగాలని తీసుకుని పోలియట్ అక్రమిత ప్రాంతంనుంచి పశ్చిమ జర్మనీకి పారిపోయివచ్చి 1959లో దీనినిపూర్తి చేశాడు.

"గ్లోబల్"

నాటింగ్‌హామ్‌లో భారతీయులకు సౌకర్యాలు

లండన్, ఫిబ్రవరి 17

నాటింగ్‌హామ్ నగరంలో కామన్ వెల్త్ పౌరులు త్వరగా స్థిర నివాసం ఏర్పరచుకుని స్థానికులతో కలసి మెలసి మసులు కొంటున్నారు. ఒక పాకిస్తానీయుడు నగర మేయర్‌గాను నియమితుడైన సంగతిని ఆ నగరంలో ఇటీవల జరిగిన భారత రిపబ్లిక్ దినోత్సవంలో బ్రిటన్‌లోని భారత డెప్యూటీ హైకమీషనర్ శ్రీ కేవలసింగ్ ప్రకటించారు. భారతదేశంపై చైనా దురాక్రమణ సందర్భంలో తక్షణం సహాయం పంపినందుకు బ్రిటన్‌కు కృతజ్ఞత తెలియజేశారు.

నాటింగ్‌హామ్ భారతీయ సంఘం ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా భారత డెప్యూటీ హైకమీషనరూ నగరపాలక సంఘం అధ్యక్షుడు ఆల్డర్మన్ ఎస్. సి. హిల్ హాజరైనారు. స్థానికులతో భారతీయులు సుఖంగా కలిసిపోతున్నందుకు సంతోషం ప్రకటించారు. లార్డు మేయరు భారతీయుల పిల్లలు త్వరత్వరగా స్థానిక పాఠశాలల్లో కుదురుకొంటున్నారని చెప్పారు.

సభ తరువాత పాట కచ్చేరీ నృత్య ప్రదర్శ జరిగినవి.

భారతీయ హెలికాప్టర్ చోదకులకు బ్రిటన్‌లో శిక్షణ

లండన్, ఫిబ్రవరి 17

భారత వైమానికదళం కాలూకు ఉద్యోగులు హెలికాప్టర్ మీద నడిపే పద్ధతులలో ఇప్పుడు శిక్షణ పొందుతున్నారు. నలుగురు పరిశీలించిన రెడ్ హిల్ లోనూ, ఇంకా పదిమంది ఉద్యోగులు అక్స్‌ఫర్డు షైర్‌లోని కిడ్లింగ్టన్‌లోను శిక్షణ పొందుతున్నారు. "కదలని రెక్క" విమానాలను నడిపే అర్హతగల చోదకులు శిక్షణ పొందుతున్న భారతీయ అభ్యర్థులందరూ శిక్షణ ఇచ్చే అధ్యాపకులు రాయల్ వైమానిక దళం కాలూకు సెంటల్ ఫ్లయింగ్ స్కూల్ గుర్తింపు పొందినవారు.

బ్రిటన్ సందర్శించేవారికి సదుపాయాలు

లండన్, ఫిబ్ర 17

వాణిజ్యానికి, లేదా సెలవులలో కాలక్షేపానికి బ్రిటన్ చూచేందుకు బ్రిటన్ వచ్చే కామన్ వెల్త్ పౌరులు బ్రిటన్ మంచిగానీ ఏ దేశాలలోని బ్రిటన్ రాయబార కార్యాలయాల మంచిగానీ అనుమతి పత్రాలు పొందనవసరంలేదు. బ్రిటన్ హోం మంత్రి శ్రీ హెన్రీ బ్రూక్ కామన్సు సభలో యీ సంగతి చెప్పారు. ప్రవేశానుమతి పత్రాలు లేనివారిని బ్రిటన్‌కు తీసుకు వెళ్ళడానికి కొన్ని నౌకా సంస్థలు నిరాకరించుతున్న సంగతి తెలుసా అని అడుగగా కరవత్రం బ్యారామూ, ఇది కాలికంగానూ పరిస్థితిని నౌకా సంస్థలకు స్పష్టం చేశామన్నారు మంత్రి.

వరంగల్ మెడికల్ కాలేజీలో అడ్మిషన్ల సంఖ్య

వచ్చే విద్యా సంవత్సరంనుంచి మరో 50 కి పెంచాలని ప్రాంతీయ వైద్యవిద్యాసంస్థ విజ్ఞప్తి

వరంగల్, ఫిబ్ర 17

జాతీయ అత్యవసర పరిస్థితుల దృష్ట్యా వచ్చే విద్యాసంవత్సరం నుంచి వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కాలేజీలో మరో 50 మంది విద్యార్థులను చేర్చుకొనుటకు అనుమతి యివ్వవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులను రీజనల్ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటీ అభ్యర్థించింది. ఈ సొసైటీదే యిక్కడి వైద్యకళాశాల నిర్వహించబడుతున్నది. ప్రయివేటు సంస్థగా నిర్వహించబడుతున్న దీనిలో ప్రస్తుతం వందమంది ఎం- బి- బి- ఎస్- విద్యార్థులకు బోధనా సౌకర్యం కల్పించబడుతున్నది.

ఇటీవల యిక్కడ జరిగిన మెడికల్ ఎడ్యుకేషన్ కమిటీ కార్యవర్గ సమావేశంలో వరంగల్ జిల్లావాసులకు వైద్య సౌకర్యాలు యింతకంటే కల్పించుటకు, వైద్యకళాశాల అవసరాలు తీర్చుటకు వీలుగా స్థానిక యం-జి-యం ఆస్పత్రిని విస్తృతంచేయుటకు కావలసిన నిధులను తృతీయపంచవర్ష ప్రణాళికాకాలంలో సమకూర్చనున్నదని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుటకు సొసైటి కార్యవర్గం నిశ్చయించింది. యం-జి-యం-ఆస్పత్రిని విస్తృతంచేయుటకై రూపొందించబడ్డ అపరేషన్ థియేటర్ (రూ 3.25 లక్షలు); వర్కుషాప్ క్వార్టర్లు (రూ 6 లక్షలు) క్లినికల్ లెక్చర్ థియేటర్, క్లినికల్ పెథాలజీ లాబరేటరీ (రూ1.25లక్షలు) లకు చెందిన నిర్మాణం తదితర స్కీములు వెంటనేమంజూరు జరుగునట్లు చూడవలసిందని రాష్ట్రప్రభుత్వాన్నికోరుటకు కార్యవర్గ సభ్యులు నిశ్చయించారు మెడికల్ కాలేజీ స్వంత భవనాలలోని క్రింది అంతస్తు నిర్మాణం పూర్తిచేయుటకు రూ 10 లక్షల మొత్తాన్ని అడ్వాన్స్ గ్రాంటుగా మంజూరు చేయవలసిందని రాష్ట్రప్రభుత్వాన్నికోరుతూ సొసైటి కార్యవర్గం మరో తీర్మానం చేసింది. కాకతీయ వైద్యకళాశాలను అభివృద్ధి చేయుటకై రూ 65లక్షలు విలువచేయు ఒకపథకాన్ని రీజనల్ మెడికల్ ఎడ్యుకేషన్ సొసైటి రూపొందించింది. ఈ స్కీంలో మెడికల్ కాలేజీకి స్వంత భవనాలు నిర్మించుటకై ప్రతిపాదించబడ్డ రూ85 లక్షలు మొత్తంకూడ చేరి వున్నవి.

జర్మనీలో ప్రాచ్య గ్రంథ సంపుటి

అనేక ప్రాచ్య గ్రంథాల కాటాలాగు కాపీలు అనేక యితర లిఖిత గ్రంథాలు జర్మనీలో వున్నాయి. ఈ గ్రంథాలకి జర్మన్ పండితులిప్పుడు ఒక కేటలాగుతయారు చేస్తున్నారు. దీనిలో 29 భాషలకి చెందిన 88,000 ప్రాచ్య గ్రంథాలని చేర్చబోతున్నారు ఇవన్నీ ఆ దేశంలోవున్న పుస్తకభాండాగారాలలోనూ, మ్యూజియంలలోనూ పురాతత్వశాలలలోనూ లభించినవి. ఈ కేటలాగును 25 వ్యాల్యూములుగా ప్రచురిస్తారు, మొదటసంపుటి మంగోలియా ప్రాచ్యగ్రంథాలు, మేపులకి సరఖండించినది. ఇది తయారయింది ఆ తరువాత సిరియా, ఆర్మీనియా, జార్జియాలకి చెందిన గ్రంథాలు; ఆ తరువాత సంస్కృత గ్రంథాలు టిబెటు గ్రంథాలు ప్రచురిస్తారు.

జర్మనీలో వివిధ విశ్వవిద్యాలయానికి చెందిన ముప్పయిమంది పండితులు యీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిని పొందిత్యము పరిశోధన ప్రోత్సహించడంలోనూ ఏర్పాటుచేసిన జర్మన్ పరిషత్తువారు ప్రచురిస్తున్నారు.

4 కోట్ల 50 లక్షల రైల్ గ్రంథాలు

వర్సెంబర్గు రైల్ పరిషత్తు తన 150వ వార్షికోత్సవంజరుపుకుంటోంది. ఇది ఇంతవరకూ బాబుగుర్రోట్ల ఏభయి లక్షల రైల్ శాపీలను అచ్చువేసి ఉచితంగా పంచిపెట్టింది. —గ్లోబల్

చేనేత వస్త్రాలు కొనే వారికి రూపాయికి 10 న. పైసల రిబేటు

హైదరాబాదు, ఫిబ్ర 17

ఈనెల 17 మరిచి 28 వ తేదీవరకు నిర్వహించబడే అఖిలభారత చేనేత వారోత్సవాల సందర్భంలో చిల్లరగా చేనేత వస్త్రాలు కొనేవారికి రూపాయికి 10 నయాపైసలు చొప్పున రిబేటు యివ్వబడుతుంది.

హైదరాబాదు చేనేత పని వారి కేంద్ర సహకార సంస్థకు చెందిన అన్ని డిపోలలోను రాష్ట్రంలోని అన్నిచేనేత సహకార సంస్థలకు చెందిన యిరవై లక్షల రిబేటు యివ్

ఇది మీకు సంబంధించి వుండవచ్చు

అత్యావసర పరిస్థితి ప్రమాదాల భీమా పథకాలు

(సరకులు మరియు ఫ్యాక్టరీలు)

కేంద్ర ప్రభుత్వపు గడువు తేదీ పొడిగింపు మూలముగా మొదటి మూడు నెలలకు సంబంధించిన ప్రీమియమ్ చెల్లించుటకు 28 ఫిబ్రవరి ఆఖరుతేదీ అయివున్నది.

చివరి రోజు రద్దీ తగ్గించుటకు దయచేసి ప్రీమియమ్ త్వరగా చెల్లించండి మరియు దయచేసి

★ దరఖాస్తు ఫారములు

ఓరియంటల్ ఫైర్ మరియు జనరల్ ఇన్స్యూరెన్స్ కం. లి. వారి ఏ ఆఫీసునుంచైనా పొందగలరు.

★ "అవుట్ లైన్ ఆఫ్ ఎమెర్జెన్సీ రిస్క్స్ ఇన్స్యూరెన్స్ స్కీమ్స్" అను చిన్న పుస్తకమును

ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కం. లి. వారి ఏ ఆఫీసు నుంచైనా వారి లేదా ఓరియంటల్ బిల్డింగ్స్, మహాత్మాగాంధీ రోడ్డు, బొంబాయి-1 వద్దనున్న వారి హెడ్డాఫీసునుంచైనా పొందవచ్చును.

★ ప్రీమియమ్‌ను ఖచ్చితముగా లెక్కకట్టండి.

ప్రతి వంద రూపాయలకూ లేదా అంతకు తక్కువగా భీమా చేసిన మొత్తమునకు నియమించిన రేట్ల ప్రకారం లెక్కకట్టి దగ్గర రూపాయకు పరిశేయండి. ఉదాహరణ: దరఖాస్తుగనుక రు. 82,820/- ల సరుకుకు భీమాకైనచో మారు రూపాయలకు 15 న.పై. చొ॥ ప్రీమియమ్ రేటును రు. 82,400/-లకు లెక్కకట్టినచో రు. 123-60 న. పై. అగును. దీనిని దగ్గర రూపాయకు పరిశేసినచో చెల్లింపవలసిన ప్రీమియమ్ రు. 124-00 అగును.

★ ప్రీమియమ్‌లు చెల్లించండి.

దగ్గరలోనున్న ట్రెజరీ ఆఫీసులలోగాని లేదా రిజర్వు బ్యాంకులోగాని లేదా ట్రెజరీ వ్యాపారం చేస్తూవున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని చెల్లించండి.

★ పూర్తి చేసిన దరఖాస్తు ఫారములకు చలానా జతచేర్చి

దగ్గరలోనున్న ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కం. లి., ఆఫీసులో యివ్వండి.

★ అత్యవసర పరిస్థితి ప్రమాదాల భీమా పథకాల క్రింద తమ ఆస్తిని భీమా చేయాలని నిర్బంధమున్నది.

ప్రత్యేక అయిభాగాని వారిఆస్తిని భీమా చేయవలసియుండి అట్లు చేయనిచో లేదా తమ ఆస్తిని భీమా చేయవలసిన మొత్తము కరాతి తక్కువ మొత్తమునకు భీమా చేసినారని దరమిలా రూపైనచో, ఆ వ్యక్తి చెల్లించక మానివేసిన మొత్తమునకు అంచనా కట్ట వసూలు చేయుటయేగాక చట్ట ప్రకారము శిక్షార్హులవుతారు.

దయచేసి ప్రీమియమ్‌లను సకాలములో చెల్లించి, పెద్ద శిక్షలను తొలగించుకోండి.

ప్రభుత్వపు ఏజంటులైన

ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెని లిమిటెడ్.

బొంబాయి-1 వారిచే జారీ చేయబడినది.



హైదరాబాద్-ఎ

మంగళవారం ఫిబ్రవరి 19

405.4 మీ (740 కిలోసై)

ఉ॥6-30 సుప్రభాతం, 6-35 కార్యక్రమ వివరణ, 6-45 భక్తిరంజని (పి ఆయ వాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా., 7-15 ప్రస్తుతాంశం, 7-20 హిందూస్థానీ సంగీత శిక్షణ, 7-30 జి.వి.శ్రీరాములు నిశార్, 8-00 అం-వా., 8-15 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పేరంటం స్త్రీలకు (విజయవాడ నుండి రిలే), 1-30 వాద్యగోష్ఠి, 1-40 హిం-వా., 1-50 తె-వా., 2-00 హైదరాబాద్ ఎ వలె, 2-10 ఉ-వా., 2-30 హైదరాబాదు ఎ వలె 2 30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 సుగమ సంగీత, 6-30 నగరవాణి కిన్నెరసాని సంగీత రూపకం (1 వ భాగం) (విశ్వనాథ సత్యనారాయణ పాటల నాధారంగా), 7-00 తె-వా., 7-15 కన్నడ లోకలకు, 7-30 ఉ-వా., 7-45 రేడియో వార్తా వాహిని, 8-00 లోకలుకోరిన పాటలు, 8-30 ఎం.ఎల్. వసంతకుమారి, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి రిలే, 9-30 విశ్వవిద్యాలయాలకు (విజయవాడ నుండి రిలే), 10.00 జి-వి-శ్రీరాములు నిశార్, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాదు ఎ వలె, 12-10 అలమేలూ వెంకటేశ్, 12.30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, అలమేలూ వెంకటేశన్, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7-00 తె-వా., 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 సాహిత్యనందిని సాహిత్య కార్యక్రమము, 7-45 హైదరాబాద్ ఎ వలె, 10-00 వారికథ (విజయవాడ నుండి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వారికథ: 11-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మెట్టుపల్లిలో శాఖా గ్రంథాలయం

శ్రీ వి. వెంకటరామారావుచే ప్రారంభోత్సవం

కరీంనగరం, ఫిబ్రవరి 17

కరీంనగరం జిల్లా మెట్టుపల్లి తాలూకా కేంద్ర స్థానములో జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ ఆధ్వర్యమున శాఖా గ్రంథాలయమునకు ప్రారంభోత్సవము యీ నెల 10 న జరుపబడెను కొంతకాలమునుండి స్థానికులచే స్థాపింపబడి నిర్వహింపబడుతు వచ్చిన జాతీయ గ్రంథాలయమును దీనిలో విలీనంచేస్తూ దానికల గ్రంథములు మరియు ఇతర స్థిరచరాస్తులన్నింటిని శాఖా గ్రంథాలయ పరం చేయబడెను. జాతీయ గ్రంథాలయ కమిటీ పక్షాన ఏర్పాటు చేయబడిన ఈ కార్యక్రమానికి శ్రీ డా. కె. గంగారాం, యం. బి. బి. యస్. అధ్యక్షత వహించిరి. ప్రార్థనానంతరం జిల్లా లోకల్ లైబ్రరీ అథారిటీ అధ్యక్షులు శ్రీ వి. వెంకటరామారావు జ్యోతిని వెలిగించి గ్రంథాలయాన్ని ప్రారంభించిరి.

భారత రచయితల నేషనల్ కౌన్సిల్

నూతన కార్యవర్గం

హైదరాబాదు, ఫిబ్రవరి 17

భారత రచయితల జాతీయ మండలికి మొన్న జరిగిన యెన్నికలలో కౌన్సిల్ అధ్యక్షులుగా డా॥ బూర్గుల రామకృష్ణారావు యెన్నికైనారు. యీ క్రింది వారు కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ యుతులు యుధ్‌వీర్ (మిలాప్ ఎడిటర్) వహాబ్ తహెర్ అలీఖాన్. ప్రధాన కార్యదర్శి అల్లా యుద్దీన్ హమీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ ఇక్రంఖమీద్, కోశాధికారి శ్రీ రాయ్ జానకీప్రసాద్, ప్రచారశాఖ యిన్చార్జి ప్రొ॥ వి ఎన్. శరన్ రెడ్డి ప్రచార శాఖ కార్యదర్శి శ్రీ ఇబ్రహీం మఫీజ్, హిందీవిభాగ కార్యదర్శి, ప్రొ॥ శివన్ దత్తు (హిందీ ఆర్ట్సు కాలేజీ ప్రిన్సిపాల్) తెలుగువిభాగం కార్యదర్శి డా॥ దివాకర్ల వెంకటావధాని ఉర్దూ, కన్నడ విభాగాల కార్యదర్శులు ప్రొ॥ అబు జఫర్ అబ్దుల్ వహీద్, హర్ భజన్ సింగ్ మంగెట్.

ఈ కార్యవర్గము 1968-69 వరకు అధికారంలో వుంటుంది. మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశానికి డా॥ బూర్గుల శ్రీకృష్ణారావు ఎం.పి అధ్యక్షత వహించారు.

వయోజన విద్య పాఠశాల

అజమాబాద్ కార్మిక సంక్షేమ కేంద్రంలో యేర్పాటు

హైదరాబాదు, ఫిబ్రవరి 17

వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనికి చెందిన మూవర్ వైఫర్ల కొరకు అజామాబాద్ కార్మికసంక్షేమ కేంద్రంలో యేర్పాటు చేయబడ్డ వయోజన విద్యా శిక్షణ తరగతులకు శ్రీ ఇ.వి. రాంరెడ్డి యీ నెల 8న ప్రారంభోత్సవము చేశారు. ఆయన తమ ప్రసంగంలో వయోజన విద్యయొక్క ప్రాముఖ్యాన్ని వివరించారు. వజీర్ సుల్తాన్ టుబాకో కంపెనివైస్ ప్రెస్ శ్రీ బి.కె. నెవాస్కర్. సంక్షేమ కేంద్రం సూపరింటెండెంటు శ్రీ ఎ. యాదగిరి శ్రీ మల్లయ్య యీ సందర్భములో జరిగిన సభలో ప్రసంగించారు. శ్రీ ఎ. పి. జోసఫ్ శ్రీ ఇ.వి. రాంరెడ్డిని పరిచయం చేశారు. శ్రీ జోసఫ్ వందన సమర్పణతో సభముగిసింది.

భారతదేశానికి బ్రిటిష్ ఆయుధాలు

సప్లయ్ చేయడానికి అదనపు బడ్జెట్‌లో సొమ్ము కేటాయింపు

లండన్, ఫిబ్రవరి 17

కామన్ వెల్త్ దేశాలలో ఇటీవల జరిగిన సంఘటనల నేపథ్యంగా 1968 మార్చి 31తో అంతమయ్యే సంవత్సరములో ఇదివరకు ఆమోదించిన అంచనాలలోని మొత్తంకాక ఇంకా పౌ॥ 1,00,00,000 ఖర్చును ఆమోదించవలసినదిగా పార్లమెంటును బ్రిటిష్ ప్రభుత్వం కోరింది.

అదనపు ఖర్చులలో ఒకటి-భారత దేశానికి సప్లయ్ చేసిన ఆయుధాలూ, పరికరాలకు పౌ॥ 30,28,000 సింధూలోయ అభివృద్ధి నిధిలో బ్రిటన్ వాటాకు పౌ॥ 28,67,000లు కూడా అవసరము

అదనపు ఖర్చులను ఫిబ్రవరి 11న బ్రిటిష్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు.

ఢిల్లీ పబ్లిక్ స్కూలు విద్యార్థులకు బహుమతి ప్రదానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

ఢిల్లీ పబ్లిక్ స్కూలు ప్రదర్శన, ప్రివర్టరీ స్కూల్ బహుమతుల ప్రధాన సభకు బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్ గోర్-బూత్ అధ్యక్షత వహించారు. పిల్లల బహుమతులను గోర్-బూత్ సతి పంచిపెట్టారు. ఆ తరువాత ప్రివర్టరీ స్కూల్ పిల్లలు విందోద ప్రదర్శన జరిపారు. భారత దేశ చరిత్రలో 1962 చాలా గడ్డు సంవత్సరమని, ఆ అనుభవం వల్ల దేశంలో ఆత్మ గౌరవం పెంపొందిన దని సర్ పాల్ వివరించారు. పాఠశాల వచ్చే సంవత్సరంలో ఇంగ్లాండ్‌లో పని చేస్తుందని ఆశిస్తున్నామన్నాడు.

రక్షణనిధికి ఆగ్నేయ రైల్వే సిబ్బంది విరాళం

కలకత్తా, ఫిబ్ర 17

ఆగ్నేయ రైల్వే ఉద్యోగులు యీ నెల 7 వ తేదీవరకు రు. 1,50,119లు మొత్తం పోగుచేసి రక్షణనిధికి విరాళంగా యిచ్చారు.

శంకర్ నగర్‌లో అగ్ని ప్రమాదం

హైదరాబాదు, ఫిబ్ర 17

మలక్‌పేట ప్రాంతంలోని శంకర్ నగర్‌లో నిన్న సాయంత్రం 8 గుడిసెలు కాలిపోయాయి. ఎవరికీ ఎట్టి గాయాలూ సంభవించలేదు.

ఆజాద్ స్మారకోపన్యాసాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

1964వ సంవత్సరం ప్రారంభంలో ఆరవ ఆజాద్ స్మారకోపన్యాస పరంపరను ఇవ్వడానికి ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఉథాంట్ సూత్రప్రాయంగా ఆమోదించారు. సమితి అండర్ సెక్రటరీ శ్రీ సి. వి. నరసింహన్, వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌కు యీ విషయాన్ని తెలియజేశారు.

శ్రీ నరసింహన్ యీ ఉదయము ప్రొఫెసర్ కబీర్‌ను కలుసుకున్నారు.

యూరోపియన్ ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షులు డా॥ వాల్టర్ హాంస్టైయిన్ 1963 మార్చి చివరలో అయిదవ ఆజాద్ స్మారకోపన్యాస పరంపరను యివ్వవచ్చునని తెలుస్తున్నది.

జాతీయ క్రమ శిక్షణ కార్యక్రమం

కొత్త శిక్షణ సంస్థల ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

జాతీయ క్రమశిక్షణ పథకం క్రింద సర్వీసులోవున్న వ్యాయామ శిక్షకుల తర్ఫీదు నిమిత్తం 3 కొత్త సంస్థలు యిచ్చాళ ప్రారంభించబడినాయి. ఈ సంస్థలు పంజాబ్‌లోని చైండ్రా గురుకుల్ పంచకులవద్ద, యు. పి. లో మీరట్‌లో స్పోర్ట్సు స్టేడియం వద్ద వున్నాయి. రాష్ట్రప్రభుత్వాలు యీ సంవత్సరంలో తర్ఫీదు చేయవలసిన 10,000 మంది ఉద్యోగాలు చేస్తున్న వ్యాయామ శిక్షకులలోను 11,00 మందిని యీ రెండు సంస్థలలో తర్ఫీదు చేయటానికి పిలుస్తుంది. మరో 1,200 మంది శిక్షకులను తర్ఫీదు చేసే నిమిత్తము గుజరాత్‌లో రాజ్‌పిప్లా వద్ద ఒకటి, మధ్యప్రదేశ్‌లో బర్వాహ వద్ద ఒకటి మొత్తం రెండు కేంద్రాలు అదనముగా త్వరలో ప్రారంభించబడనున్నాయి.

ప్రజా వ్యవహారాల సంఘం

ఢిల్లీలో ఈ నెల 19వ తేదీన సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్ర 17

జాతీయ రక్షణ సమితి శాఖాధికారి ప్రజా వ్యవహారాల సంఘం ఢిల్లీలో దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్ బహదూర్ అధ్యక్షత క్రింద ఈ నెల 19వ తేదీన సమావేశమవుతుంది.

ఈ సంఘంలోని ఇతర సభ్యులు వీరు-రేడియో సమాచార శాఖ మంత్రి, జమ్మూ, కాశ్మీర్ ప్రధాన మంత్రి, పంజాబ్ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, శ్రీ కందూభాయ్ దేశాయ్, శ్రీ అశోక్ మెహతా, శ్రీ పవన్ కారా,

కోపరేటివ్ సిగరెట్ ఫ్యాక్టరీ

గుంటూరు జిల్లాలో నెలకొల్పే సూచన

గుంటూరు, ఫిబ్ర 17

సహకార పద్ధతులపై ఒక సిగరెట్ ఫ్యాక్టరీని గుంటూరు జిల్లాలో యేర్పాటుచేసే ప్రతిపాదనను ప్రభుత్వము పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆర్థిక సలహాదారు శ్రీ పి. ముద్దుకృష్ణ ఇటీవల ఇక్కడికి వచ్చినపుడు ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వై. కె. ఎస్. ప్రభాకరావుతో యీ విషయరి గురించి సంప్రదింపులు జరిపారు. తర్వాత ఆయన స్థానిక యిండస్ట్రియల్ ఎస్టేట్‌ను సందర్శించారు. ఎస్టేట్ పరిశ్రమలసంఘ అధ్యక్షులు శ్రీ పి. ఎస్. వెంకటేశ్వరరావు శ్రీ ముద్దుకృష్ణకు స్వాగతము చెప్పి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని వివిధ పారిశ్రామిక యూనిట్లనుచూపి అక్కడ జరుగుతున్న కృషిని వివరించారు.

నేటి రాత్రి

జగపతి పిక్చర్స్:

అన్నపూర్ణ

(తెలుగు)

నాగేశ్వరరావు, జమున, అగ్గయ్య, గుమ్మడి, గిరిజ, రేలంగి, రమణారెడ్డి.

దర్శకత్వం:

వి. మధుసూదనరావు

రాజేశ్వర్ టాకీస్

సికింద్రాబాద్

ఆటలు: 2-00, 7-30, 10-30.

ప్రకటన

ఉస్మానియా విశ్వవిద్యాలయ డైరీ ఫారమునకు, పశు వైద్యశాలల కోళ్ళ ఫారమునకు, దాన పశుతదితర వస్తువులు 1968-64 సంవత్సరములో సరఫరా చేయుటకు దరఖాస్తులు ఈ వ్యాపారములో అనుభవమున్న వారినుండి దరఖాస్తు ఫారములు కోరబడుచున్నవి. టెండర్ల పై "దాన సప్లయి చేయుటకు టెండరు" అని వ్రాసి డైరీఫారము సూపరింటెండెంటుగారి ఆఫీసులో పశువుల దాన టెండర్లు మరియు కోళ్ళఫారము ఆఫీసులో కోళ్ళదాన సరఫరా టెండర్లు మార్చి 8వ తేది 1968 సాయంకాలము 5 గంటలలోపున దాఖలు చేయవలెను.

దరఖాస్తు ఫారములు దానికి సంబంధించిన యితర విషయములు రెండు రూపాయల రుసుము చెల్లించి డైరీ ఫారము సూపరింటెండెంటుగారి కార్యాలయమునందు మరియు కోళ్ళదాన టెండరు ఫారములు కోళ్ళ ఫారముల కార్యాలయమునుండి పొందవచ్చును.

డైరీ ఫారమును మరియు కోళ్ళ ఫారమును వేరే వేరే టెండర్లు దాఖలు చేయవలయును.

సూపరింటెండెంటు

డైరీ ఫారము

ఉస్మానియా విశ్వవిద్యాలయము.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పశువుల శాఖ

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండెంట్, వెటర్నరి బయోలాజికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, మల్లేపల్లి లైన్స్, బైరామాబాద్ పోస్టు, హైదరాబాద్.

టెండర్ నోటీసు

పశువులకు, గొర్రెలకు ధాన్యములు 1968-64 సంవత్సరమునకు 1-4-1968 నుండి 31-3-1964 వరకు సప్లయి చేయుటకు సూపరింటెండెంట్ వెటర్నరి బయోలాజికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ హైదరాబాద్ వారిచే సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు 27-2-1968 మధ్యాహ్నము 12 గం. లోగా చేరవలయును. అదే రోజున 2 గంటలకు టెండర్లు నోపన్ చేయబడును. టెండరు ఫారములు పై తెలిపిన తేది లోగా, ఆఫీసు పనిచేయు దినములలో సెట్టు 1 కి రు. 5-10 న.పై. నగదుగా చెల్లించి, పై తెలిపిన ఆఫీసు నుండి పొందవచ్చును. ఒకరు కొన్న ఫారములు మరియొకరికి చెల్లవేరవు.

సూపరింటెండెంటు,

వెటర్నరి బయోలాజికల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్,

హైదరాబాద్.

తుపాకులు, రైఫిళ్ళ వేలం అమ్మకం

దిగువ మహాహరించిన తుపాకులు, ఆయుధములు, సెకండ్‌హ్యాండ్ సిటీపోలీస్ హెడ్‌క్వార్టర్స్ ఆర్మ్స్‌డంప్, పేట్లబురుజు, హైదరాబాద్-(ఆం. ప్ర.) నందు 4-3-1968 ఉ॥ 10-30 వేలం వేయబడును. వేలం లోని వస్తువులన్నియు అమ్మబడేవరకు వేలం కొనసాగించబడును.

ఆయుధముల వివరము:	పరిమాణము: సంఖ్య	ఉద్దేశించబడిన వివిధ ధరలు
(1) వివిధరకముల బోర్స్ గల పర్‌గన్స్, షాట్‌గన్స్.	35	రు. 5/- నుండి రు. 500/-
(2) వివిధరకముల బోర్ గల రైఫిల్స్.	116	రు. 50/- నుండి రు. 600/-
(3) వివిధరకముల బోర్ గల రివాల్వర్స్.	87	రు. 50/- నుండి రు. 100/-
(4) ,, ,, పిస్తోళ్లు	54	రు. 30/- నుండి రు. 400/-
(5) ,, డబిఎమ్ఎల్ తుపాకులు	27	రు. 25/- నుండి రు. 400/-
(6) ,, ఎమ్. ఎల్. పిస్తోళ్ళు	84	రు. 5/- నుండి రు. 75/-
(7) ,, ఎమ్.ఎల్. రివాల్వర్స్	48	రు. 10/- నుండి రు. 50/-
(8) ఎమ్.ఎల్. శారబైన్ (బ్లండర్ బస్)	32	రు. 10/- నుండి రు. 100/-
(9) ఎస్ బి ఎమ్ ఎల్ తుపాకులు (ఉత్తమరకం)	348	ప్రతిది రు. 25/-
(10) ,, (కొన్ని భాగములు పోయిన వాటితో మామూలువి)	102	రు. 10/- నుండి రు. 17/-
(11) మామూలు కట్టుకున్న బరల్ స్కాట్స్		
(12) ఎమ్. ఎల్. గన్స్ అమ్యునిషన్.		

పై ఆయుధములు కొన్ని ఉపయోగపడేవి మిగతావి కొన్ని భాగములు పోవుటవల్ల రిపేరు చేయుటకు వీలయినవి. ఎక్కువ భాగపు ఎమ్. ఎల్. గన్స్ తప్ప మిగతా ఆయుధము విదేశీతయారీలు పాట ఉద్దేశించబడిన ధరమండి ప్రారంభించబడును. లైసెన్సు గలిగియున్న వారికి మాత్రమే ఆయుధములు అమ్మబడును.

ఆర్మ్స్ డీలర్లు తమ అధికారాలనుండి యీ వేలంలో కొనగలిగిన ఆయుధముల పరిమాణము చూపు సర్టిఫికెట్లు పంపవలెను. పాటదారులు రు. 2000/- యీ కార్యాలయంలో డిపాజిట్ చేసి 15 రోజులలోపు కొన్న అకౌంటును పరిష్కారం చేసుకోగలరు.

గెలుపొందిన పాటదార్లు వేలం ప్రదేశమున 25% డిపాజిట్ చెల్లించి మిగతాపైకం వేలంఅయిన తేదీనుండి 15 రోజుల లోపు చెల్లించి ఆయుధములు తీసుకొని వెళ్ళవలెను. గెలుపొందిన పాటదారు 15 రోజుల లోపు మిగతాపైకం చెల్లించనియెడల డిపాజిట్ పైకం ప్రభుత్వమునకు స్వాధీనపరుచబడును. ఆయుధములను తిరిగి వేలం వేయుటలో ప్రభుత్వానికి నష్టం వస్తేయెడల అట్టిది మొదటిపాటదారే చెల్లించవలసియుండును.

నిబంధనల ప్రకారం అమ్మకంపన్ను వసూలుచేయబడును.

ఎక్కువ పాటదారుఅయిన, కాకపోయిన ఏ కారణము చూపక ఆయుధము అమ్మకము నిలిపివేయుటకు పోలీస్ కమీషనర్‌కు హక్కుగలదు.

(సం) ఎమ్. సాఫ్‌దర్ హుసేన్, ఐ. పి. ఎస్.

డిప్యూటీకమీషనర్ ఆఫ్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్,

పేట్లబురుజు, హైదరాబాద్-(ఆం. ప్ర.)

గోలకొండపత్రిక చందారేట్లు

సంవత్సరమునకు	...	రు 27/-
అర్ధ సంవత్సరమునకు	...	రు 14/-
మూడు నెలలకు	...	రు 7/-
ఒక పత్రిక వెల		7 నయా పైసలు.

మూడునెలలకు తక్కువకాలము చందాతీసుకొనబడదు.

మేనేజరు,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండర్ నోటీసు

ఈ దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టరయిన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి వహించిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాదు ప్రధాన కార్యస్థానంగా గల మెడక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరు గారిచే స్వీకరించబడును.

అదే రోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	పనుల పేర్లు	కంట్రాక్టు పద్ధతి	అయాన ధనం మొత్తము	అగ్రిమెంట్ బాండ్ ప్రాయు సమయములో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు	పనిపూర్తి చేయవలసిన కాల పరిమితి	టెండరు పత్రి ములధర అమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకం తేది
1.	మహబూబ్‌నగర్ జిల్లాలో మఖ్తల్ నారాయణపేట రోడ్డుపై మైలు 4/4 వద్ద లింగంపల్లి వాగుపై కాజ్‌వే నిర్మాణము.	పూర్తి కంట్రాక్టు	రూ. 7880/-	రూ. 7880/-	12 నెలలు	రూ. 32-64	15-3-68	6-3-68 నుండి 18-3-68
2.	నిజామాబాద్ జిల్లాలో జానకంపేట మొనరా రోడ్డు (మైలు 0/ అండ్ 7/1) పై బ్లాక్ టాపింగ్ పని చేయడము.	,,	రూ. 2875/-	రూ. 2875/-	12 నెలలు	రూ. 11-22	15-3-68	7-3-68 నుండి 18-3-68
3.	నిజామాబాద్ జిల్లాలో దిచ్చిపల్లి నర్సి రోడ్డు (26/4+256 '-84/4-125') పై బ్లాక్ టాపింగ్ పనిచేయడము.	,,	రూ. 4975/-	రూ. 4975/-	12 నెలలు	రూ. 19-26	15-3-68	,,
4.	నిజామాబాద్ జిల్లాలో గోవిందాపూరు కుచ్చాపల్లి రోడ్డుపై బ్లాక్ టాపింగ్ పనిచేయడము.	,,	రూ. 3750/-	రూ. 3750/-	12 నెలలు	రూ. 12-24	15-3-68	,,
5.	నిజామాబాద్ జిల్లాలో అతిసాగర్ కళ్యాణ్‌పూర్ రోడ్డుపై బ్లాక్ టాపింగ్ పనిచేయడము	,,	రూ. 3750/-	రూ. 3750/-	12 నెలలు	రూ. 12-24	15-3-68	,,
6.	నిజామాబాద్ జిల్లాలో దుర్కి బిర్కూర్ రోడ్‌పై మెటలింగ్ పని చేయడము.	,,	రూ. 5000/-	రూ. 5000/-	12 నెలలు	రూ. 14-28	15-3-68	,,

ప్లానులు స్పెసిఫికేషన్‌లతో సహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకముతో సహా రొక్కంగా చెల్లించి పై కార్యాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు ఏ రోజునైనా ఉదయం 10-30 గంటలనుండి సాయంత్రము 5-00 గంటల వరకు పొందవచ్చును.

ఎం. రంగస్వామి

సూపరింటెండింగ్ ఇంజనీరు పి. డబ్ల్యు. డి. మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్స్ హైదరాబాద్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

పబ్లిక్ నోటీసు

హైదరాబాద్ గూడా గన్‌ఫౌండ్రీలోని ఆర్. ఎ. హౌస్. నెం. 5-9-444 నుంచి 46 వరకు యీ క్రింది షెడ్యూల్‌లో గల 18.88 చ. గ. ల స్థలాన్ని ప్రజావసరాల నిమిత్తం హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అమ్ముటకు శ్రీ కాజీ సయ్యద్ షౌకత్ హుస్సేన్ భార్య శ్రీమతి మహబూబున్నిసాబేగం కంట్రాక్టు వ్రాసి యిచ్చిన సందర్భంలో యీ నోటీసు యివ్వబడినది.

సదరు ఆస్తి పైకగాని అందులో కొంతవరకు గాని మార్టిగేజి, సేల్ గిఫ్టు, లీజ్ హక్కులున్నట్లు ఆక్షేపణలు తెలుపు వారు యీ నోటీసు ప్రచురణ జరిగిన తేదీ లగాయతు 14 రోజులలోగా తమ ఆక్షేపణను హక్కులను లిఖిత పూర్వకంగా యీ క్రింది కార్యాలయంలో అందజేయవలెను. ఈ గడువు తీరిన తర్వాత వచ్చే ఆక్షేపణలు, హక్కులు పరిశీలించబడవు. ఈ ఆస్తికి సంబంధించిన అమ్మకపు లావాదేవీలు పూర్తి చేయబడును.

హైదరాబాద్ గూడాలోని గన్‌ఫౌండ్రీ వద్దగల 18.88 చ. గ. ల స్థిరాస్తి షెడ్యూలు.

సరిహద్దులు :-

ఉత్తరం	నందు
దక్షిణం	పాప్ నెం. 5-9-414.
తూర్పు	దేవాలయం
పడమర	సి. సి. రోడ్ 28'-0" వెడల్పు

(సం)

కమిషనర్, ఎం. సి. హెచ్.

22-2-63 11-30 గం॥ గొప్ప విడుదల

జీపీ ఫిలిమ్స్ సమర్పించు:

మేరీ సూరత్ తేరీ ఆంఖేం

దర్శకత్వం: ఆర్. కె. ఖాన్. సంగీతం: ఎస్. డి. బర్మన్.

తా: అశోక్‌కుమార్, ఆషాపారేఖ్, ప్రదీప్‌కుమార్, కన్హయ్యలాల్, అచలసాహదేవ్, మారుతి.

నౌరంగ్-హైదరాబాద్ ? ? ?సికింద్రాబాద్

ఫిబ్రవరి 22 నుండి 24 వరకు 4 ఆటలు: ఉ॥ 11-30, 3-15, 6-30, 9-30.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

తగ్గింపు రేట్లపై

నేటి నుండి గురువారము వరకు 21 ఫిబ్రవరి 63

ప్రతిరోజు సా॥2-15కు ప్రత్యేకమ్యాట్నీలు

డి. వి. ఎస్. ప్రొడక్షన్స్: పెళ్లి పిలుపు

తా: ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి, గిరిజ.

అంజలి థియేటర్ - సికింద్రాబాద్

రేట్లు: రు. 1-60, 1-20, 0-80, 0-40

6 వ సంయుక్త వారం

ఎల్. బి. లక్ష్మన్స్:

అన్నా-నన్నాలి

తా: దేవానంద్, సాధన, సంధ్యారాయ్.

బసంత్-హైదరాబాద్

ఆటలు: 2-15, 7-30, 10-30.

అజంతా-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 7-30, 10-30

మరియు హబీబ్-(వాంటెడ్)

శ్రీనివాస్ పిక్చర్ ప్యాలెస్ వరంగల్.

అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల

4 వ సంయుక్త వారం

జూపిటర్ పిక్చర్స్:

వాల్మీకి

(తెలుగు)

దర్శకత్వం: సి. ఎస్. రావు

సంగీతం: ఘంటసాల

సాగర్-హైదరాబాద్

మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 7-30, 10-45.

—ఈస్టిండియా విడుదల.

4 వ సంయుక్త వారం!

పద్మినీ పిక్చర్స్:

పెంపుడు కూతురు

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: వి. ఆర్. పంతులు. సంగీతం: టి. జి. లింగప్ప.

తా: ఎన్. టి. రామారావు, దేవిక, రేలంగి మరియు రమణారెడ్డి.

కమల్-హైదరాబాద్ అలంకార్-సికింద్రాబాద్

ఆటలు: 7-30, 10-30. గం.

2 వ వారం మార్కండేయ-వరంగల్. రోజ్-కరీంనగర్

సాధుశాంతస్వభావులైన మోన్పాలు

మన హిమాలయ సరిహద్దు ప్రాంతం: అక్కడి ప్రజలు, స్థలాలు

నీఫాలోని ఆదిమజాతులలో, చైనా దురాక్రమణవల్ల ఎక్కువగా కష్టనష్టాలకు గురైంది మోన్పాలు.

"బుద్ధునివలె సాధువులైన చైనా సరిహద్దు రక్షకదళాలు" వారి ఇళ్ళను, వాకిళ్ళను కొల్లగొట్టి ఆస్తిపాస్తులు దోచుకుని, సరళ ప్రశాంతంగా సాగిపోయే వారి జీవనాన్ని ఛిన్నాభిన్నం చేసివేశారు. తరతరాలుగా నివసిస్తున్న తమ యిళ్ళను, ప్రజలను వదలిపెట్టి అస్సాంలోని మైదాన ప్రాంతాలకు తలదాచుకునే నిమిత్తం ఈ మోన్పాలు వలాయనం చేయవలసి వచ్చింది. ఈ అష్టకష్టాలనూ సహజసిద్ధమైన స్థయిర్యంతో భరించి వారు ఇప్పుడు తిరిగి తమ యిళ్ళకు, వాకిళ్ళకు మెల్లి మెల్లిగా చేరుకుంటున్నారు. కాని ఈ ఆపదలను గడిచి గట్టెక్కడంలో వారు పొందిన అనుభూతి వారి మనఃఫలకాలపై మాయనిముద్ర వేసింది. చైనా ప్రజావిమోచన సైన్యం తమకు కలిగించిన యమయాతనలను వారు ఇంతలో విస్మరించే అవకాశం లేదు.

ఇంతటి ఆర్తి, ఆపదలు మోన్పాల వంటి సాధు శాంతస్వభావులకు, కళాశాస్త్రాలు ప్రశాంతంగా తమ వృత్తులు తాము చేసుకుంటూ కష్టపడి పనిచేసే సౌశీల్యవంతులకు, సంభవించడము మరింత దయనీయం. బుద్ధుని అపార కరుణాప్రవాహిని ఏ దేశ ప్రజలైనా ప్రభావితము చేసివుంటే, అందులో మోన్పాలు ప్రథమ గణ్యులని చెప్పవచ్చును. మోన్పాల కారుణ్యం, దయ అనేక విధాలుగా వ్యక్తమవుతుంది. వారికి ముఖ్యంగా పనిపాటలన్నా నోరులేని మూగజీవాలన్నా అంతులేని ప్రేమ. వారు శిశువులు, పశువుల విషయంలో చూపే అనురాగం, శ్రద్ధా సాటిలేనివి.

కళాదృష్టి

మోన్పాల కళాదృష్టికి సౌందర్యోపాసనకూ, వారి దారిద్ర్యము కొంతవరకు ప్రతిబంధకంగా నిలిచినప్పటికీ వారికి సహజసిద్ధంగా వున్న యీ సౌందర్య దృష్టి పలువిధాలుగా వారి జీవితంలో వ్యక్తమవుతూ వుంటుంది. మోన్పాల కళాసృష్టి ముఖ్యంగా వారి దేవాలయాలను, గృహాలను, తమ శరీరాలను, పుష్పాలతో అలంకరించుకోవడంలో ద్యోతకమవుతుంది. వారి కళాప్రియత్వం రంగు రంగులవడికట్లు, దట్టీలుశిరోవేష్టనాలు, కమల విందుగా రంగులతో అలంకరించినవారి వింగాణీ, కొయ్య పాత్రలలో పరాకాష్ఠనందుకుంది. ఈ ఆదిమజాతికి వర్ణచిత్రణలో వున్న నైపుణి వారి ఆరామాల కుడ్యాలమీద, పాంస్కృతిక కేంద్రాలలోను వెల్లివిరిసి కనిపిస్తుంది.

నీఫాలోని తామెంగ్ డివిజన్ ఉత్తర ప్రాంతం యీ మోన్పాలకు నివాస భూమి. అక్కడి వాతావరణం అతి శీతలముగా, ఒక్కొక్కప్పుడు మిక్కిలి దుర్భరంగా ఉంటుంది. వారి గ్రామాలు 5,000 అడుగుల మొదలు 12,000 అడుగులదాకా ఎత్తున వుంటాయి. ఈ డివిజన్ ప్రధాన కార్యస్థానమైన బోండిలా, ఇండియాలోని పరిపాలనా కేంద్రాలలోకెల్లా ఎక్కువ ఎత్తున వుంది. ఇది సముద్రమట్టానికి 9,000 అడుగులు పైగా వుంటుంది. అంత ఎత్తులో అలాంటి వాతావరణములో జీవితం గడపడం కష్టసాధ్యమైన విషయమే. అందువల్ల మోన్పాలు కొయ్యతోను, రాళ్ళతోను ఇనువ పెట్టెలవలె గట్టి ఇళ్ళు కట్టుకుంటారు. ద్వారబంధాలను, తలుపులను రంగు రంగుల డిజైన్లతో చక్కగా అలంకరించుకొని వాటిని వీలైనంత రమణీయంగా రూపొందించుకుంటారు. ఇక మోన్పాల దుస్తులు కూడా అక్కడి వాతావరణానికి అనుకూలమైనవిగానే వుంటాయి. పది కాలాలపాటు మన్నే గట్టి చెచ్చటి దుస్తుంమ వారు ధరిస్తారు. ఈదుస్తులు చెచ్చగా వుండటమే కాకుండా సొంపుగాకంటికి ఇంపుకొలుపుతు వుంటాయి.

మోన్పాలకు సంగీత,నృత్యకళలలో గొప్ప అభినివేశంవుంది. వాస్తవానికి వారికి నృత్యకళ ప్రాణం. రకరకాల మూక నాటకాలు వారు వేస్తూ వుంటారు. కళ్ళుచెదిరే రంగులతో నదురుగావుండే దుస్తులు కొన్నిసన్నతంగా చెక్కిన రంగు రంగుల బుట్టబొమ్మల వేషాలు ధరించి వీరు యీనాటకాలు ఆడుతూవుంటారు. మద్దెలలు, తాళాలు తాళాలువాయిస్తూవుంటే ఉద్వేగంగా జనం వీటినిచూస్తూ వుంటారు. మధ్య మధ్య హాస్యగాళ్ళువచ్చి ప్రేక్షకుల్ని తమ చమత్కారవైభవంతో అందిస్తూ వుంటారు. పదో ఒక నీతి లేదా కథ ఈనాటకాలకు ఆధారంగా వుంటుంది.

తవాంగ్ అరామం

తవాంగ్ వద్దవున్న ఆరామం యీ మోన్పాల జీవితానికి, కేంద్రంవంటిది. పర్వత పార్శ్వాన కట్టిన యీ గొప్ప ఆశ్రమం మోన్పా జాతిని కులదేవత వలె పరిరక్షిస్తూ వుంటుంది. మత విషయాలలోగానీ, ఆధ్యాత్మిక విషయాలలోగాని, సలహా సహాయాలు పొందిన ఊరట చెందగోరె మోన్పాలు ఈ ఆరామానికి ఎప్పుడూ వెళుతూ వుంటారు. ఒక్కొక్కప్పుడు ఐహిక విషయాలలో సలహాకోసము కూడా యీ ఆరామం అధిపతులను వారు అర్థిస్తూ వుంటారు. ఈ ఆరామం మోన్పాల జ్ఞానపిపాసను తీరుస్తూ, వారి సాంస్కృతిక జీవనాన్ని సుసంపన్నం చేస్తోంది. ఇక్కడ మత గ్రంథాలనేకం భాండాగారంలో నిల్వచేయబడి వున్నాయి. ప్రజలకు నృత్య నాటకాలనిమిత్తం శాలవలిన వేషభూషలు కూడా యిక్కడ నిలవచేయబడి వున్నాయి.

మోన్పాలు నివసించే ప్రాంతానికి దక్షిణంగా షర్డుక్ పెన్లు అనే మరొక జాతి నివసిస్తోంది. వీరి సంఖ్య సుమారు 1200 వుంటుంది. వీరి ముఖ్య వట్టణం రూప. ఈ రూప కూడా ఇరువరలో పరిపాలనా కేంద్రముగా వుండేది.

షర్డుక్ పెన్లు టిబెట్-మంగోలా జాతికి చెందినవారు. వీరు కూడా లామా సాధు స్వభావులు. తెలుపు రంగులో ఆకర్షణీయంగా వుండి చూపరులను ఆకట్టుకొంటారు. దృఢకాయులు; మధ్యస్థమైన ఎత్తులో వుంటారు.

షర్డుక్ పెన్లు

షర్డుక్ పెన్లు కూడా మోన్పాల వలెనే శాంతస్వభావులే కాక ఎప్పుడూ ఆనందంతో అనురాగంతో తొణికిసలాడుతూ వుంటారు. మర్యాద,మన్ననలు తెలిసినవారు. కొత్తవారికిముందు యీ షర్డుక్ పెన్లు సంకోచంతో జంకుతూ వున్నట్లు కనిపిస్తారు. నోరు విప్పి మాట్లాడరు. కాని ప్రథమ పరిచయము అయినాక ఎదుటి వారితో మనసు విప్పి మాట్లాడడమే కాకుండా తమ హృదయాలను వారికర్పిస్తారు. వీరు సర్వసాధారణముగా అతి విశ్వాసంతులు. చిత్తశుద్ధి, ఋజుత్వము వీరిలో రూపుకట్టాయి. కాని మైదానాలలో నివసించే ప్రజలతో వీరికి కొంతవరకూ సంపర్కం వుండడంవల్ల కూడా యీ షర్డుక్ పెన్లకు వ్యాపార విషయాలలోను, లోక వ్యవహారాలలోను కొంత తెలివితేటలు అబ్బాయి.

వడ్రంగులలో వీరు చాలా నేర్పరులు. పెట్టెలు, మేజాలు, కుర్చీలు, జీపులు కొయ్యతో అతి సుకారంగా వీరు తయారుచేస్తారు. భోజన పాత్రలను, ఇతర పాత్రలను వీరు వగిపీలు చెక్కి అందం ఉట్టిపడేటట్టు తీర్చి దిద్దుతారు. బోండిలాలోని కుటీర పరిశ్రమల శిక్షణ ఉత్పత్తి కేంద్రంలో యీ జాతికి చెందిన కుర్రవాళ్లు వడ్రంగం నేర్చుకుని, ఆధునిక పరికరాలతో వివిధ రకాల వస్తువులను తయారుచేస్తున్నారు. సంప్రదాయసిద్ధమైనతమవృత్తి వద్దతులను మెరుగు పరిచి అభివృద్ధి చేసుకుంటున్నారు.

షర్డుక్ పెన్లు పాటించే కొన్ని ప్రథాలకు, ఉత్సవాలు ఇండియాలో అనుసరించే వాటికి చాలా దగ్గర పోలిక వుంది. కొత్తగా పుట్టిన శిశువుకు మూడో సాడు షర్డుక్ పెన్ తల్లిదండ్రులు నామకరణ మహోత్సవము జరుపుతారు. ఆ సందర్భములో గ్రామ పురోహితునిచేత శిశువుకు పేరు పెట్టిస్తారు. శిశువుకు ఒక యేడాది నిండగానే మేనమామ స్వయంగాజుట్టు కత్తి రిస్తారు. ఆ శిరోజాలను పేకరించి గృహంలో జాగ్రత్తగా భద్రపరుస్తారు. ఈ శిశువు, ఇండియాలో మనం జరుపుకునే శిరోముండన కార్యమువుకు తుల్యమైనదని చెప్పవచ్చు.

డాప్లాలు

తామెంగ్ డివిజనులోనే మరో ముఖ్యమైన ఆదిమజాతి-ఆకాలు, నేపాచరిత్రలో వీరు ప్రసిద్ధికెక్కారు. తాము "వన రాజు" వంశీయులమని వీరు చెప్పుకుంటూవుంటారు. తేజ్‌పూర్ వద్ద కృష్ణ భగవానునితో ఈ వనరాజు కత్తి యుద్ధంచేశాడని ఇతిహాసం.

పడమట నివసించే ఈ సాధుస్వభావులైన సంస్కారంగల ఆదిమజాతులకూ ఈ డివిజనులో తూర్పుప్రాంతములో నివసించే అవాగరక జాతులు బంగ్నీ, డాప్లాలకు పోలికే లేదు. బంగ్నీలు, డాప్లాలు మొదటినుంచి అల్లరులకు, తిరుగుబాట్లకు పేరువడ్డవారు. వీరిసంఖ్య సుమారుగా 80,000 ఈ ఆదిమజాతుల గ్రామాలు తూర్పు దిక్కున సుబాన్‌సిరి లో చాలా దూరము వరకూ వ్యాపించి వున్నాయి. వీరి యిళ్లు విడివిగా కాకుండా పల్లా వుంటాయి. వీటిలో వారు, వారి బంధువులు, బంధువుల కుటుంబాలు, బానిసలు, పేషకులు, అంతా కలిసి నివసిస్తూవుంటారు. ఒక్కొక్క గ్రామంలో యిలాంటి యిళ్ళు అనేకము వున్నప్పటికీ వారు కలిసికట్టుగా గ్రామ జీవనం గడపడం వుండదు.

పూర్వకాలములో ఒక ఇంటికీ ఇంటికీ ఇంటికీ మధ్య పచ్చగడ్డివేస్తే భగ్గుమంటూ చిరకాల కలహాలు రాజుతూ వుండేవి. తరుచు యీ కలహాలలో యిరుగు పొరుగువారు కూడా జోక్యం కల్పించుకొనేవారు కాదు. ఈ ఆజన్మ వైరాలతో పడలేక కొన్ని కుటుంబాలు ఇతర గ్రామాలకు తరలిపోతూ వుండేవి. బంగ్నీలకు ఇతర జాతులకు యీ విషయంలో చాలా తేడాఉంది. ఇతర ఆదిమ జాతులవారు తమ గ్రామాలలో శాశ్వతంగా అనేక తరాల పాటు ఒకచోట పాతుకొని వుంటారు. కాని బంగ్నీలు మాత్రం తమ నివాసాలను అడపాదడపా మారుస్తూనేఉంటారు.

కామెంగ్, సుబాన్‌సిరిలోని బంగ్నీలు, డాప్లాలు ఇతర జాతులకంటే పేదరికం అనుభవిస్తూ వెనకబడి వున్నారు. వారికి, కళలకు సగమెసక వృత్తులలో నైపుణ్యం మృగ్యం. చెట్టు బెరడునుంచి తీసిన నారదారాలతో కొంతఅల్లికపని చేయగలిగినవారిలో చాలమందికి నేతపనికూడా తెలియదు. కొద్దిగా కమ్మరం, కుమ్మరం వారికి వచ్చును. కాని, ఎక్కువగా వారు పేము పనిలో సిద్ధహస్తులు. సుగవారు నడుముకు పైనుంచి కిందదాకా అనేక దట్టీలు కట్టుకొని శవచలాగధరిస్తారు.

ఇతరులను ఎప్పుడూ అనుమానంతో చూస్తూ, కరుకుగా-దురుసుగా ప్రవర్తిస్తూ, తరతరాలుగా వారు తమలో తాము కలహించుకుంటూవస్తున్నారు. అనువంశికంగా వస్తున్న ఈకలహాలలో తరుచూ రక్తపాతాలు జరుగుతూ ఉంటాయి అనేకమంది ఈ కలహాలకు బలిఅయ్యారు. పశుగవాణం, గోగ్రహణం వీరిలో సర్వసామాన్యం ఐతే యిప్పుడిప్పుడే వీరిలో ఈ జాతిలో కూడా కొన్నిమార్పులు వస్తున్నాయి వీరు బాగా సంస్కారవంతులైతే వీరి బలాఢ్యత, ధైర్య స్థయిరాలు వీరికి గొప్ప వన్నెతెచ్చి ఆదర్శప్రాయులైన పౌరులుగా రూపొందుతారనడములో సందేహంలేదు.

.....

వైద్య స్టోర్సు డిపోల వస్తువులు

డిపార్టుమెంటు చార్జీలు తగ్గింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17

మద్రాసు, బొంబాయి, కలకత్తా, కార్నాల్, హైదరాబాదు నగరాల్లో వున్న వైద్యస్టోర్సు డిపోలు, వైద్య స్టోర్సువస్తువులను తెప్పించుకునేవారికి చాటిని సవ్లయిచేసే, డిపార్టుమెంటు చార్జీల క్రింద నూటికి 16 2/3 చొప్పున వసూలుచేస్తుంటాయి- కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు, రైల్వేలు, స్థానిక సంస్థలు మొదలయినవాని ఆధ్వర్యము క్రింద వున్న సివిల్ వైద్యసంస్థలు తదితరములు ఈ డిపోలనుండి ఈ వైద్య స్టోర్సు వస్తువులను తెప్పించుకుంటాయి.

వైద్య స్టోర్సు డిపోలు సమర్థతతో పనిచేసినందువల్ల ఎక్కువ ఆదాయము లభించడంతో, భారత ప్రభుత్వం ప్రస్తుతం అమలులోవున్న డిపార్టుమెంటు ఛార్జీల రేటును నూటికి 16 2/3 నుండి నూటికి 10 కి 1963 ఫిబ్రవరి 1వ తేదీ నుండి తగ్గించాలని నిశ్చయించింది. ఈ తగ్గింపు 1964 మార్చి 31వ తేదీ వరకు అమలులో వుంటుంది. ఈ విషయాలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ జారీచేసిన పత్రికా ప్రకటనలో తెలుపబడినాయి.

ఆలేరులో ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

ఆలేరు, ఫిబ్ర 17

ఆలేరు బ్లాక్‌లో నున్న 150 మంది ఉపాధ్యాయులలో దాదాపు 100 మందిపైగా ఉపాధ్యాయులు 10-2-1963 ఉదయం 11-00 గం॥ లకు జి.వ.ఉన్నత పాఠశాల ఆలేరులో శ్రీ కె. అనంతరెడ్డి అధ్యక్షతన సమావేశమైరి. అధ్యక్షులుతొలివలుపులలో సంఘకార్యకర్తలుకుండవలసినకార్యకర్తలు, సంఘశ్రేయస్సు, ఐక్యతమరియు ఉద్యోగములోని విద్యుక్త ధర్మాలపై వివరముగా ప్రబోధించిరి.

తదుపరి శ్రీ కె. సత్యనారాయణ కార్యదర్శి నివేదిక చదువగా సర్వసమ్మతముగా ఆమోదింపబడెను. ఈ దిగువ నూతన కార్యవర్గం ఎన్నుకోబడెను:-

అధ్యక్షులు శ్రీ కె. అనంతరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ బి. నర్సయ్య, కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. విశ్వనాథం, కోశాధికారి శ్రీ ఎస్. నారాయణ.

బాండుంగ్ నుంచి బోమ్‌డిలా, అక్కడి నుంచి కొలంబోకు:

కూలిపోయిన విశ్వాసాలగోడ

ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ రాజకీయ జీవితంలో భారతదేశంపై చైనా పెద్ద ఎత్తున సాగించిన దాడిని మించిన విషాద సంఘటన మరొకటిలేదు. భారత చైనా కుల పరాజయాలుగాని, భారతదేశం తాలూకు కొంత ప్రాంతం శత్రువుల హస్తగతం కావడం కూడా అంతటి ఘోరస ఘటనలు కావు. ఇది మిత్రద్రోహం, విశ్వాస పరాజయం.

ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ పదిహేనేళ్ళుగా చైనాతో స్నేహంచేసి ఆఫ్రికా-ఆసియా దేశాల మండలిలో సహ సభ్యురాలుగా చైనా నిజాయితీని విశ్వసిస్తూవచ్చారు. చైనా ప్రకటించిన శాంతి భావాలు నిజంలాగే కన్పించాయి. అయితే కొన్ని సందర్భాలలో చైనా కొన్ని కవ్వదాట్లు వేసినా, చైనా నిజ స్వరూపం బయటపడినా కొందరతనంతో చైనా స్నేహాన్ని విడిచిపుచ్చడంగాని, చైనా సహృదయత్వంతో నమ్మకాన్ని కోల్పోవడంగాని శ్రీ నెహ్రూ చేయలేదు.

చైనా ప్రభుత్వ పరిగణన

చైనా ప్రజా ప్రభుత్వం స్థిరపడిన సత్యమని ప్రపంచం గుర్తించాలని, ఆ ప్రభుత్వాన్ని పరిగణించకపోవడం అర్థరహితమైనదనిఅని శ్రీ నెహ్రూయే మొట్టమొదట హెచ్చరించారు. ఐక్యరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం వుండాలని శ్రీ నెహ్రూ పదేపదే ఆవశ్యకత లభించినప్పుడల్లా వాదించారు. ఐక్యరాజ్య సమితిలోని భారత ప్రతినిధులు ఒకరితర్వాత ఒకరు చైనాకు సమితి సభ్యత్వం యివ్వాలని పట్టుపట్టడముజరిగింది.

చైనా-భారతదేశాలు 1954 ఏప్రిలులో పంచశీలఒప్పందంపై సంతకాలు చేయడంతో ఉభయదేశాలమధ్యమైత్రి మరింత దృఢపడింది. కనీసం భారతదేశం ఆశించేస్థాయికాకపోవున్నది. ఆదేసంవత్సరం జూన్ నెలలో ప్రశాంత సహజీవనసంచసూత్రాలపట్లభారత-చైనా స్నేహసంబంధంలో విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ చౌఎన్‌లై భారతప్రధాన మంత్రితోశలని ఒకప్రకటన చేశారు.

పదిహేను రోజులు తిరగకముందే భారతసైనికులు చైనాప్రాంతంలోకి చొచ్చుకువచ్చారని ఆరోపిస్తూ భారత ప్రాంతాలలోని పాలావోలపైకి సాయుధసైనికులు చొచ్చుకురావడముతో ఈ స్నేహసంబంధాలకు మొదటిదెబ్బ తగిలినది.

1954 అక్టోబరులో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ పెకింగు వెళ్ళినప్పుడు 50,000 చదరపు మైళ్ళ భారతప్రాంతము చైనాప్రాంతంగా చూపబడిన పటాలను చూడటం తటస్థించింది. పంచశీలనుఅంగీకరించి భారతదేశంతో గాఢస్నేహాన్ని ప్రకటించిన చైనా అట్టి హక్కులను ఎలా కోరుతుంది? అందులో ఏదో పొరపాటు వుండివుంటుందని శ్రీ నెహ్రూ అనుకున్నారు. కాదుకాదు అవి పాత పటాలని మాయబుచ్చింది.

బాండుంగ్ సమావేశం

తర్వాత బాండుంగ్ సమావేశం జరిగింది. ఆసియా, ఆఫ్రికా దేశాలు ప్రశాంత సహజీవన సిద్ధాంతానికి కట్టుబడి ప్రపంచంలోని యితర దేశాలకు మార్గదర్శకంగా వున్నందుకు శ్రీ నెహ్రూ చాల సంతోషపడి, చైనా ప్రతినిధిగా శ్రీచౌఎన్‌లైను పరిచయం చేశారు. చౌఎన్‌లైకూడా ఆ సమావేశం ఆమోదించిన సిద్ధాంతాలను హృదయ పూర్వకంగా ఆమోదించినట్లు ప్రకటించారు. ఏదేశ పరిహద్దులనూ చైనా అతిక్రమించదనీ, పొరపాటున చైనాప్రజలు యితరదేశ పరిహద్దుల అతిక్రమిస్తే చైనా ప్రభుత్వం బుద్ధిచెపుతుందని కూడా చౌఎన్‌లై సమావేశంలో చెల్లడించారు. ఆచితమవని జరుపుకోడానికి వల్లించిన ప్రియవచనాలని శ్రీ నెహ్రూగారు ఎవరుమాత్రం అనుకోగలరు? ప్రశాంత సహజీవన సిద్ధాంతాన్ని చైనాతోపాటు 29 ఆసియా, ఆఫ్రికా దేశాలు ఆమోదించడంతో శ్రీ నెహ్రూ ఎంతోసంతోషంతో స్వదేశానికి తిరిగివచ్చారు. 1955ఏప్రిల్ 30వ పార్లమెంటులో ఒక ప్రకటనచేస్తూ "బాండుంగ్ సమావేశం చరిత్రాత్మక సంఘటన. ప్రపంచ జవాబాలో సగం జవాబాగల ప్రాంతం మేలుకొన్నది" అన్నారు శ్రీ నెహ్రూ. దూరప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితిని తొలగించడానికి అమెరికాతో నేరుగా సంభాషణలు జరుపుతానని శ్రీ చౌఎన్‌లై చేసిన బహిరంగ ప్రకటనను శ్రీ నెహ్రూ శ్లాఘించారు.

చివరకు తేలిందేమిటంటే తనదురాక్రమణ వాంఛను కప్పిపుచ్చడానికి పంచశీల సిద్ధాంతాలను చైనాముసుగుక్రింద వాడుకున్నదని, వాటినినాదాలకు మించిన విలువ యివ్వలేదని తేలిపోయింది.

1959 నవంబరు 7వ తేదీన భారతదేశానికిచెందిన 50,000 చదరపుమైళ్ళ ప్రాంతంతమదేనని చైనాప్రకటించింది ఈచర్య ప్రశాంతసహజీవనమూలాదు; మిత్రత్వం అంతరంచెశారు. 1959 నవంబరు 16వతేదీన శ్రీ నెహ్రూ చైనా ప్రధానమంత్రికి లేఖ వ్రాస్తూ, మన ఉభయదేశాల స్నేహాన్ని వాంఛిస్తున్నానుకాని స్నేహ ప్రకటనలు చేసి సంతకాలు చేసివలాపచారం తొలగిపోదు అన్నారు.

దానితో చైనా నిజాయితీని గురించి శ్రీ నెహ్రూకుగల భ్రమ దానితో తొలగిపోయింది. ఆ నిజాయితీ చేతలలో చూపాలన్నారు. 1960లో చౌఎన్‌లై మరొకసారి భారత దేశానికి వచ్చారు. ఏప్రిల్ 20వ న్యూఢిల్లీలో మాట్లాడుతూ, చైనా-భారత దేశాల శాశ్వతమైత్రిని పునరుద్ఘాటిస్తూ, "సరిహద్దు సమస్య శాశ్వతమైనదీ,అంత ముఖ్యం కానిదీను". అన్నారు చైనా ప్రధాన మంత్రి; అయినప్పటికీ ఆ సమస్యాంతియతంగా పరిష్కారం అవుతుందన్న ఆశతోనే వున్నారు శ్రీ నెహ్రూ. చైనా నుంచి ప్రమాదం వున్నదని గుర్తించి కూడా శాంతియుత పద్ధతులలో ఆ సమస్యను పరిష్కరించుకోగలమన్న ఆశాభావాన్ని శ్రీ నెహ్రూ తిరిగి వెల్లడించారు.

ఈ ఆశ నిరాశ కావడానికి మరో రెండేళ్ళు పట్టింది. 1962 అక్టోబరు 20వ తేదీన చైనా భారత దేశంపై పెద్ద పెట్టున దాడి మొదలుపెట్టే సరికి చైనా శాంతియుత విధానం కపట నాటకమని తేలిపోయింది. 1962 అక్టోబర్ 27న ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చైనా ప్రధానమంత్రికి వ్రాసిన లేఖలో యీ వైఖరికి ఆశ్చర్యాన్ని, ఆందోళనను ప్రకటించారు.

చైనా బాండుంగ్ నుంచి బోమ్‌డిలాకు ఒక్క అంగ చేసింది.

చైనా వైఖరిలో మార్పు యిప్పటికైనా వున్నదా? శాంతి, శాంతి అంటూ వక్రంగా మాట్లాడుతున్నది. కొలంబో ప్రతిపాదనల విషయములో మొదటి అనుకూలాన్ని ప్రకటించింది. తర్వాత ఒక అడుగు "ముందుకు" వేసింది. శాంతియుత పరిష్కారానికి చైనా కలిసివస్తుందన్న విశ్వాసంతో ప్రపంచం ఆ తరుణంకోసం ఎదురు చూస్తున్నది.

ప్రభుత్వ ఆయుర్వేద కళాశాల విద్యార్థి సంఘ ఆధ్వర్యాన యీనెల 18 వ తేది సాయంత్రము 6-30 లకు స్వామి వివేకానందుని శతాబ్ద్యుత్సవం కళాశాల ఆవరణలో జరుగుతుంది. రాష్ట్ర న్యాయ సమాహారశాఖలమంత్రి శ్రీ పి.వి.నరసింహారావు ఉత్సవ సభకు అధ్యక్షతవహిస్తారు. ఉస్మానియా మహిళా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతిశ్రీదేవి, శ్రీసీతారామాచారి ప్రభృతులు సభలో ప్రసంగిస్తారు. సభకు ముందు రాష్ట్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆయుర్వేద కళాశాలలోస్వామి వివేకానందుని ఛాయాచిత్రాన్ని ఆవిష్కరిస్తారు.

12 వ సంయుక్త వారం

ప్రభాత్‌లో ప్రత్యేక వేళలు: 2-00, 6-00, 9-30

జయంతి పిక్చర్స్ వారి

శ్రీ కృష్ణార్జున యుద్ధము

(తెలుగు)

ప్రభాత్- హైదరాబాద్

ఆటలు: 2-00, 6-00, 9-30

ప్యారడైజ్ - సికింద్రాబాద్

ఆటలు: 7-30, 10-45.

—విజయ విడుదల

4 వ సంయుక్త వారం

వి. వి. ఎమ్స్:

'మస్ మౌజీ'

సంగీతం: మదన్ మోహన్

దిల్‌షాద్ & మినర్వా

హైదరాబాద్ సికింద్రాబాద్

2-30, 7-30, 10-30 7-30, 10-30

2 వ వారం:

చిత్రలేఖ (ఎమ్. థియేటర్) మోహన్ కొరంగాబాద్

త్వరలో విడుదల: ప్రకాష్-గుల్బర్గా

అన్నపూర్ణ పిక్చర్స్ (1962) విడుదల

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మీసైజు 179 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

ఖవాని ఖట్టాచార్య విరచిత

(3) సోమెనీ హంగర్సు- నవల (తెలుగు అనువాదము) డెమ్మీసైజు 311 పేజీలు (పోస్టేజీవేరే) } రూ. 2-00

కీ॥శే॥ కురుగంటి సీతారామయ్యగారు ప్రచురణలు.

(1) కురుగంటి కథావళి రూ. 1-50

(2) షడ్దర్శనములు రూ. 1-00

(3) కురుగంటి వ్యాస లహరి రూ. 2-50

చైతన్యవంతమైన మహాయుద్ధంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

శ్రీ పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

బషీర్‌బాగ్‌రోడ్, హైదరాబాద్

Edited printed and published by